RNI/APTEL/2023/85189

# పల్నాటి సాక్షి

ప్రజా వారధి పల్నాటి సాక్షి

జాతీయ తెలుగు దిన పత్రిక

పల్నాటి సాక్షి
జాతీయ తెలుగు దినపత్రిక
పల్నాటి సాక్షి తెలుగు డైలీ దినపత్రికలో పని చేయుటకు, ఆంధ్ర, తెలంగాణ, లోని పలు జిల్లాలకు రిపోర్టర్స్ కావలెను.
జిల్లా బ్యూరో, జిల్లా ఇన్‌చార్జ్, జిల్లా స్టాఫ్ రిపోర్టర్, జిల్లా క్రైమ్ రిపోర్ట్, జిల్లా యాడ్స్ రిపోర్టర్, నియోజకవర్గ డివిజన్ ఇన్‌చార్జ్, నియోజకవర్గ ఆర్సి ఇన్‌చార్జ్, మండల రిపోర్టర్
ఆసక్తి ఉన్న రిపోర్టర్స్ ఈ నెంబర్‌కి కాల్ చేయగలరు
ఎడిటర్ సైదారావు : 8919255756
జిల్లా ఇన్‌చార్జ్ : జ్యోతిరాజు 9440538222, 8919137592

సంపుటి : 03 సంచిక : 121 ప్రచురణ : గుంటూరు సంపాదకులు : నంబూరి చిన్న సైదయ్య మంగళవారం 28-10-2025 పేజీలు: 8 వెల : రూ. 3/-

CIRCULATED AT ANANTAPUR, GUNTUR, KRISHNA, EAST & WEST GODAVARI, PRAKASAM, NELLORE, VISAKHAPATNAM, VIZIANAGARAM, KURNOOL, KADAPA, SRIKAKULAM, CHITTOOR

### మొంథా తుపానుపై సీఎం చంద్రబాబు సమీక్ష..

# ప్రధాని మోదీ ఫోన్, యంత్రాంగానికి కీలక ఆదేశాలు

## మొంథా తుపానుపై సచివాలయంలో సీఎం చంద్రబాబు సమీక్ష

**సీఎంకు ఫోన్ చేసి వివరాలు అడిగిన ప్రధాని మోదీ**
**కాకినాడకు 680 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైన తుపాను రేపు రాత్రికి తీరం దాటే అవకాశం ఉందని అంచనా**
**కృష్ణా జిల్లాకు అతి భారీ వర్ష సూచన పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిక**




అమరావతి, అక్టోబరు27 (పల్నాటిసాక్షి) మొంథా తుపాను ముంచుకొస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. సీఎం చంద్రబాబు సచివాలయంలోని ఆర్టీజీఎస్ (రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ) కేంద్రం నుంచి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ కూడా చంద్రబాబుకు ఫోన్ చేసి తుపాను పరిస్థితిపై ఆరా తీశారు. ప్రస్తుతం మొంథా తుపాను కాకినాడకు 680 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని అధికారులు సీఎంకు వివరించారు. గంటకు 16 కిలోమీటర్ల వేగంతో ఇది తీరం వైపు కదులుతోందని, రేపు రాత్రికి తీరాన్ని తాకే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేశారు. తుపాను ప్రభావంతో ఈరోజు, రేపు కృష్ణా జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు

మిగతా 2లో...

### ఏపీ కోస్తాపై మొదలైన

# 'మొంథా' తుపాను ప్రభావం



## ఏపీ తీరం వైపు 'మొంథా' తుపాను

- రేపటికి తీవ్రరూపం దాల్చే అవకాశం
- పలుచోట్ల ఈదురు గాలులతో కూడిన వర్షాలు
- ప్రస్తుతం కాకినాడకు 570 కి.మీ దూరంలో కేంద్రీకృతం
- తీరం వెంబడి గంటకు 110 కి.మీ వేగంతో గాలులు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న విపత్తుల నిర్వహణ సంస్థ

2 లో

## రంగంలోకి ఆమ్రపాలి..

### అధికారుల పరుగులే పరుగులు



కృష్ణా జిల్లా అక్టోబరు27(పల్నాటిసాక్షి) మొంథా తుఫాను ప్రభావంతో ఏపీలోని పలు ప్రాంతాల్లో ఇప్పటికే ఈదురుగాలులతో వర్షాలు కురుస్తున్నారు. తుఫాను నేపథ్యంలో అప్రమత్తమైన మంత్రులు, అధికారులు.. ఎలాంటి నష్టం జరుగకుండా చర్యలు తీసుకుంటారు. ఇక మొంథా తుఫాన్ నేపథ్యంలో కృష్ణా జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమితులైన ఐఏఎస్ అధికారి ఆమ్రపాలి.. వెంటనే రంగంలోకి దిగారు. ఆమ్రపాలి రాకతో అధికార యంత్రాంగం మరింత అప్రమత్తమైంది. జిల్లాకు వచ్చిన

మిగతా 2లో...

### బస్సు దగ్ధం ఘటన..

# డెడ్‌బాడీస్ అప్పగింత పూర్తి

కర్నూలు,అక్టోబరు27 (పల్నాటిసాక్షి) కర్నూలులో జరిగిన బస్సు ప్రమాద ఘటనలో నేటితో మృతదేహాల అప్పగింత పూర్తి అయ్యింది. ఈరోజు (సోమవారం) ఉదయం తమిళనాడు రాష్ట్రానికి చెందిన ప్రశాంత్ (29) మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు అధికారులు. కర్నూలు ఎమ్మార్వో ఆంజనేయులు, పోలీసుల సమక్షంలో కర్నూలు స్మశాన వాటికలో ప్రశాంత్ మృతదేహానికి కుటుంబసభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. కాగా.. ఈనెల 24న జిల్లాలో జరిగిన బస్సు దగ్ధం ఘటనలో 19 మంది సజీవదహనం అయిన విషయం తెలిసిందే. మృతదేహాలను డీఎన్‌ఏ నివేదిక ఆధారంగా కుటుంబసభ్యులకు అధికారులు అప్పగించారు. నిన్నటి వరకు 18 మృతదేహాలను వారి కుటుంబాలకు అప్పగించారు. శుక్రవారం (ఈనెల



24న) ప్రమాదం జరుగగా అదే రోజు అర్ధరాత్రి రెండు గంటల వరకు డాక్టర్లు 16 బృందాలుగా ఏర్పడి డెడ్‌బాడీస్‌కు డీఎన్‌ఏ పరీక్షలు నిర్వహించారు. బంధువుల డీఏఎన్ తీసుకుని అదే రోజు పరీక్ష నిమిత్తం మంగళగిరి ల్యాబ్‌కు పంపించారు. ఆదివారం ఉదయం డీఎన్‌ఏ రిపోర్ట్లు రావడంతో మృతదేహాలను బంధువులకు అప్పగించే కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. డీఎన్‌ఏ రిపోర్టుల మ్యాచింగ్ ప్రకారం మృతదేహాలను వారివారి కుటుంబసభ్యులకు హ్యాండోవర్ చేశారు.

### తుపాను తీరప్రాంతాల్లో

## సహాయక చర్యలు వేగవంతం చేయాలి..

# మంత్రి లోకేష్ కీలక ఆదేశాలు



అమరావతి, అక్టోబరు27 (పల్నాటిసాక్షి) : మొంథా తుపాను ప్రభావం అధికంగా ఉండే నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు అంతా క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ దిశానిర్దేశం చేశారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు మంత్రి నారా లోకేశ్.ప్రస్తుత సమాచారం ప్రకారం కాకినాడ సమీపంలో తుపాను తీరం దాటే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. ఆ ప్రాంతంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు సంయుక్తంగా పరిస్థితిని సమీక్షిస్తూ ప్రజలకు అవసరమైన సాయం అందించాలని సూచించారు. అవసరమైతే కూటమి పార్టీలకు చెందిన కేడర్ ఆయా ప్రాంతాల్లో సహాయక చర్యల్లో పాల్గొనాలని ఆజ్ఞాపించారు. తుపాను ప్రభావిత తీరప్రాంతాలు, లంక గ్రామాల్లోని ప్రజల కోసం ముందస్తుగా సహాయ శిబిరాలను ఏర్పాటు చేయాలని మార్గనిర్దేశం చేశారు. ఆయా శిబిరాల్లోని నిరాశ్రయులకు అవసరమైన ఆహారం, నీరు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు మంత్రి నారా లోకేశ్.భారీ వర్షాల కారణంగా ఎలాంటి అంటురోగాలు ప్రబలకుండా వైద్యా, ఆరోగ్య శాఖ సిబ్బంది చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అత్యవసర వైద్యసేవల కోసం అంబులెన్స్‌లు, మందులు సిద్ధంగా ఉంచుకోవాలని దిశానిర్దేశం చేశారు. ప్రజలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా ఆ శాఖ సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఆజ్ఞాపిం చారు. కమ్యూనికేషన్ సమస్యలు తలెత్తకుండా సెల్‌ఫోన్ ఆపరేటర్లు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు మంత్రి నారా లోకేష్.

మిగతా 2లో...

### హారతితో ప్రమాణం

## నకిలీ మద్యం కేసు వేడి



అమరావతి, అక్టోబరు27 (పల్నాటిసాక్షి) : ఆంధ్రప్రదేశ్‌లో నకిలీ మద్యం కేసు రాజకీయంగా పెద్ద చర్చకు దారితీస్తోంది. అధికార పార్టీ – ప్రతిపక్షం మధ్య ఆరోపణలు, ప్రతిఆరోపణలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి.

మిగతా 2లో...

### సీజేఐగా

## జస్టిస్ సూర్యకాంత్



న్యూఢిల్లీ, అక్టోబరు27 (పల్నాటిసాక్షి) న్యూఢిల్లీ: సుప్రీంకోర్టు కొత్త ప్రధాన నాయమూర్తి గా జస్టిస్ సూర్యకాంత్ నియమితులు కానున్నారు.

మిగతా 2లో...

### పరకామణి కేసు..

## హైకోర్టు కీలక ఉత్తర్వులు




తిరుపతి,అక్టోబరు27 (పల్నాటిసాక్షి): తిరుమల పరకామణిలో చోరీకి సంబంధించిన కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది.

మిగతా 2లో...

### ఇంద్రకీలాద్రి ఆలయ ప్రాంగణంలో

## రాజకీయ వ్యాఖ్యలు చేయొద్దు..

### పాలక మండలి విజ్ఞప్తి



విజయవాడ, అక్టోబరు27(పల్నాటిసాక్షి): విజయవాడ కనకదుర్గా మల్లేశ్వరస్వామి ఆలయ పరిధిలో

మిగతా 2లో...

మొదటి పేజీ తరువాయి

# మొంథా తుపానుపై సీఎం చంద్రబాబు సమీక్ష..

## ప్రధాని మోదీ ఫోన్, యంత్రాంగానికి కీలక ఆదేశాలు

కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అలాగే గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్, పల్నాడు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయని హెచ్చరించారు.ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రతీ గంటకు తుపాను కదలికలను గమనిస్తూ, వర్షాలు, వరదలకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. పంట నష్టం జరగకుండా కాలువ గట్లను పటిష్టం చేయాలని స్పష్టం చేశారు. ప్రధాని కార్యాలయంతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని మంత్రి నారా లోకేశ్‌కు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రులు నారా లోకేశ్, అనిత, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్

ఆయన పేరును సీజేఐ భూషణ్ రామకృష్ణ గవాయ్  కేంద్రానికి సిఫారసు చేశారు. జస్టిస్ చంద్రకాంత్ పేరును ఒక లేఖలో కేంద్ర న్యాయశాఖ మంత్రికి ఆయన తెలియజేశారు. గవాయ్ వారసుడి ఎన్నిక ప్రక్రియను కేంద్ర ఇటీవల ప్రారంభించిన నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకుంది.నిబంధనల ప్రకారం సుప్రీంకోర్టు సీనియర్ జడ్జిని సీజేఐ పదవికి ఎంపిక చేస్తారు. ప్రస్తుతం అత్యున్నత న్యాయస్థానంలో జస్టిస్ కాంత్ సీనియర్ మోస్ట్ న్యాయమూర్తిగా ఉన్నారు. గవాయ్ నవంబర్ 23న పదవీ విరమణ చేయనున్నారు. దీంతో దేశ 53వ సీజేఐగా జస్టిస్ కాంత్ బాధ్యతలు చేపడతారు. 2027 ఫిబ్రవరి 9వ తేదీ వరకూ ఆయన ఈ పదవిలో ఉంటారు.

జస్టిస్ సూర్యకాంత్ ఎవరు? హర్యానాలోని హిస్సార్‌లో 1962 ఫిబ్రవరి 10న జస్టిస్ సూర్యకాంత్ జన్మించారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయ్యారు. 370వ అధికరణ రద్దు, భావ ప్రకటనా స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, అవినీతి, పర్యావరణం, లింగ సమానత్వం వంటి కీలక తీర్పులు ఇచ్చిన ధర్మాసనాల్లో ఆయన ఉన్నారు. ఎన్నికల జవాబుదారీతనంపై తన నిబద్ధతను చాటుకుంటూ బిహార్ ఓటర్ల జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది వివరాలను వెల్లడించాలని ఇటీవల ఎన్నికల కమిషన్‌ను ఆయన ఆదేశించారు. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్‌తో సహా బార్ అసోసియేషన్లలో మూడింట ఒక వంతు సీట్లు మహిళలకు రిజర్వ్ చేయాలని చారిత్రక ఆదేశాలు సైతం ఇచ్చారు. 2022లో ప్రధాని నరేంద్ర మోదీ పంజాబ్ పర్యటనలో భద్రతా లోపాలపై దర్యాప్తునకు ఐదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించిన ధర్మాసనంలో ఆయన కూడా ఉన్నారు. రక్షణ బలగాలకు ఓఆర్ఓపీ స్కీమ్‌ను సైతం ఆయన ధ్రువీకరించారు. పెగాసస్ స్పైవేర్ కేసును విచారించిన ధర్మాసనంలోనూ ఆయన ఉన్నారు.

# హారతితో ప్రమాణం నకిలీ మద్యం కేసు వేడి

ఈ వివాదంలో మాజీ మంత్రి జోగి రమేష్(%జీశీస్త్రఱ ఘఎవంష్ట్ర%) కీలకంగా నిలిచారు.

దుర్గగుడి వద్ద హారతి వెలిగించి ప్రమాణం

విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో ఆయన కుటుంబ సమేతంగా చేతిలో హారతి వెలిగించి అమ్మవారిని సాక్షిగా ప్రమాణం చేశారు. తాను ఎలాంటి అవినీతి, అక్రమ కార్యకలాపాలకు పాల్పడలేదని జోగి రమేష్(%జీశీస్త్రఱ ఘఎవంష్ట్ర%) స్పష్టం చేశారు. "నా వ్యక్తిత్వాన్ని దెబ్బతీయడానికి కుట్ర జరుగుతోంది. చాంద్రబాబు నాయుడు(%జష్ట్రఘఅనతీఘఝఎబ చీఘఱఅబ%) రాజకీయంగా ఎదుర్కోలేక నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు," అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రంగంలోకి ఆమ్రపాలి.. అధికారుల పరుగులే పరుగులు

మరుక్షణమే ఫీల్డ్ విజిట్‌తో అధికారులను పరుగులు పెట్టించారు ఆమ్రపాలి.

మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన పలు పునరావాస కేంద్రాలను సందర్శించారు. పునరావాస కేంద్రాల్లో అధికారులు చేపట్టిన ఏర్పాట్లను ఆమ్రపాలికి జాయింట్ కలెక్టర్ నవీన్ వివరించారు. లోతట్టు ప్రాంత ప్రజలందరినీ పునరావాస కేంద్రాలకు తరలించాలని ఈ సందర్భంగా అధికారులకు ఆర్డర్స్ పాస్ చేశారు.

# పరకామణి కేసు..

## హైకోర్టు కీలక ఉత్తర్వులు

ఈ కేసును లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవడంపై ఏపీ హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మొత్తం వ్యవహారం పై దర్యాప్తు చేయాలని సీఐడీని ఆదేశించింది. డైరెక్టర్ జనరల్ స్థాయికి తగ్గని అధికారిని ఐవోగా నియమించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. పరకామణి కేసు రాజీ వ్యవహారంలో టీటీడీ బోర్డు, అధికారుల పాత్ర పై కూడా దర్యాప్తు చేయాలని ధర్మాసనం ఆదేశించింది. పరకామణిలో చోరీకి పాల్పడిన రవికుమార్ ఆస్తుల పై దర్యాప్తు చేయాలని డైరెక్టర్ జనరల్ ఏసీబీకి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. రవికుమార్, కుటుంబ సభ్యుల స్థిర,చర ఆస్తులతో పాటు బ్యాంక్ ఖాతాలను పరిశీలించాలని స్పష్టం చేసింది. వారికి సంబంధించిన ఆస్తులను రిజిస్ట్రేషన్ ద్వారా వేరే వారికి ఏమైనా బదలాయించారా? అనే విషయం పై కూడా దర్యాప్తు చేపట్టి.. నివేదికను తదుపరి విచారణలోగా కోర్టు ముందు ఉంచాలని ఏసీబీ, సీఐడీకి హైకోర్టు ఆదేశించింది. ఈ కేసు తదుపరి విచారణ డిసెంబర్ 2కి వాయిదా వేసింది.

# ఇంద్రకీలాద్రి ఆలయ ప్రాంగణంలో

## రాజకీయ వ్యాఖ్యలు చేయొద్దు.. పాలక మండలి విజ్ఞప్తి

ఎలాంటి రాజకీయ విమర్శలు చేయొద్దని పాలకమండలి సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రాజకీయ పక్షాలు అందరికీ ఇదే కీలక విజ్ఞప్తి చేశారు. ఇంద్రకీలాద్రి ఆలయ ప్రాంగణం పవిత్రమైనదని.. దయచేసి అమ్మవారి ప్రాంగణంలో రాజకీయ ఉపన్యాసాలు, రాజకీయ ఆరోపణలు చేయటం మానుకోవాలని సూచించారు పాలకమండలి సభ్యులు.

దుర్గగుడి ప్రాంగణం, ఘాట్ రోడ్డు, కామదేను అమ్మవారి ఆలయం, కనకదుర్గానగర్ సమీప ప్రాంతాల్లో ఎలాంటి రాజకీయ అంశాలకు తావులేదని స్పష్టం చేశారు పాలకమండలి సభ్యులు. దేవాలయ సమీపంలో ఎలాంటి రాజకీయ వ్యాఖ్యలు చేయకూడదని చెప్పుకొచ్చారు. ఆలయాలకు రాజకీయాలను ముడిపెట్టే ప్రయత్నం ఏమాత్రం చేయొద్దని విన్నవించారు.

మొదటి పేజీ తరువాయి

# ఏపీ కోస్తాపై మొదలైన

## 'మొంథా' తుపాను ప్రభావం

బంగాళాఖాతంలో ఏర్పడిన 'మొంథా' తుపాను ప్రభావం ఆంధ్రప్రదేశ్ కోస్తా జిల్లాలపై ప్రారంభమైంది. తుపాను కారణంగా ఇప్పటికే పలు ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. తుపాను తీరానికి సమీపించే కొద్దీ దీని ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది.

విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించిన తాజా వివరాల ప్రకారం, 'మొంథా' తుపాను గడిచిన 6 గంటల్లో గంటకు 18 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ వాయవ్య దిశగా కదులుతోంది. ప్రస్తుతం ఇది చెన్నైకి 520 కిలోమీటర్లు, కాకినాడకు 570 కిలోమీటర్లు, విశాఖపట్నంకు 600 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది.

ఈ తుపాను మరింత బలపడి రేపు (మంగళవారం) ఉదయానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో తీరం వెంబడి గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. అధికారులు జారీ చేసే హెచ్చరికలను పాటిస్తూ సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తుపాను కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# మొంథా తుఫాన్ ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని


## - పునరావాసం సదుపాయాలపై అవగాహన కార్యక్రమం




పల్నాటిసాక్షి ప్రతినిధి/తిరువూరు:  తిరువూరు బైపాస్ సమీపంలోని 4వ వార్డు, జంగాల కాలనీ రాజుపేట-2 సచివాలయం పరిధిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజలకు తుఫాన్ సమయంలో జాగ్రత్తలు, అత్యవసర సేవల వివరాలు, సురక్షిత ప్రదేశాలకు తరలింపు విధానాలు, ప్రభుత్వం అందించే సహాయ సదుపాయాలపై వివరంగా అవగాహన కల్పించారు.

ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు

# అమరావతిలో బ్యాంకుల శంకుస్థాపన వాయిదా



ఇంటర్నెట్ డెస్క్: అక్టోబరు27(పల్నాటిసాక్షి) :రాజధాని అమరావతిలో ఈ నెల 28వ తేదీన జరగాల్సిన బ్యాంకుల శంకుస్థాపన కార్యక్రమం మొంథా తుఫాన్ కారణంగా వాయిదా పడింది. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా అమరావతిలో ఒకేసారి 12 జాతీయ బ్యాంకుల రాష్ట్రస్థాయి ప్రధాన కార్యాలయాల నిర్మాణాలకు శంకుస్థాపన చేయాలని మొదట నిర్ణయించారు. తుఫాన్ పరిస్థితుల నేపథ్యంలో వాయిదా వేశారు. 2014-19 మధ్యకాలంలోనే అమరావతిలో ఉద్దండరాయునిపాలెం వద్ద 12 జాతీయ బ్యాంకుల కోసం స్థలాలు కేటాయించారు. భూముల చదును కూడా పూర్తయింది. కానీ 2019లో జగన్ అధికారంలోకి రావడంతో బ్యాంకులు ఆ స్థలాలు స్వాధీనం చేసుకోవడానికి ముందుకురాలేదు. రాష్ట్రంలో మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చాక బ్యాంకర్లతో సంప్రదింపులు జరిపి కార్యాలయాల ఏర్పాటుకు మార్గం సుగమం చేశారు. ఎస్‌బీఐకి 3 ఎకరాలు కేటాయించారు. ఆ స్థలంలో ఎస్‌బీఐ 14 అంతస్థుల భవనం నిర్మించనుంది. కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇండియన్ బ్యాంక్, ఏపీ స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా కార్యాలయాలు నిర్మించుకునేందుకు ముందుకు వచ్చాయి.

# భయపెడుతున్న పెద్ద చెరువు



**పూడ్చిన గండి నుంచి బయటకు వెళుతున్న ఊట నీరు**

**గత ఏడాది గండి.. పూడ్చివేత**

**తుఫాన్ హెచ్చరికతో ఆందోళన**

నూజివీడు, అక్టోబరు27(పల్నాటిసాక్షి) : పట్టణంలో పెద్దచెరువు గట్టు బలహీనంగా ఉండడంతో తుఫాను హెచ్చరిక నేపథ్యంలో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గత ఏడాది ఇదే సమయంలో చెరువుకు గండిపడి పట్టణం నీట మునిగింది. ఇటీవల గండిని తూతూమంత్రంగా మట్టితో కప్పి ఉంచారు. కొద్దిరోజులుగా పడుతున్న వర్షాలకు గండి నుంచి ఊట నీరు ఉబుకుతోంది. రానున్న మూడు రోజులు భారీ వర్షాలు పడితే ముంపు తప్పదని కొప్పుల వెలమపేట, నూజివీడులోని ముంపుప్రాంతాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

200 ఎకరాల చెరువు

200 ఎకరాల విస్తీర్ణంతో ఉన్న చెరువు నిర్వహణ గత కొన్నేళ్లుగా లోపభూయిష్టంతో ఉంది. గత ఏడాది భారీ వర్షాలకు 24 గంటల్లో చెరువు పూర్తిగా నిండి చెరువుకట్ట రెండుచోట్ల తెగి నీరు ముంచెత్తింది.

గండి పూడ్చివేతలో జాప్యం

ఏడాది క్రితం చెరువుకు పడిన గండిని పక్కాగా పూడ్చడానికి ఇంతవరకు పటిష్ట చర్యలు తీసుకోలేదు. నాడు నూజివీడుతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అనేక చెరువులకు గండ్లుపడ్డాయి. వాటిని యుద్ధప్రాతిపదికన ప్రభుత్వం పూడ్చి రక్షణ చర్యలు చేపట్టింది. నూజివీడు చెరువు గండిని పూడ్చడానికి జాప్యంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై సిమెంట్‌గోడ నిర్మాణాల పేరుతో ప్రభుత్వానికి సకాలంలో నివేదికలు పంపక పోవడం వల్ల నిధులు మంజూరు కాలేదు. 2 నెలల క్రిందట ఒక కాంట్రాక్టర్‌తో చెరువులోని మట్టితోనే గండిని పూడ్చి ఇసుక బస్తాలువేసి అధికారులు మమ అనిపించారు. ఇటీవల వర్షానికి గండి వద్ద నీరు ఉబుకుతోంది. ప్రస్తుతం తుఫాన్ హెచ్చరికతో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి.చెరువులో నీరు లేకపోవడంతో అధికార పార్టీ నేతలు మట్టి తోలకాలకు తెరతీశారు. మధ్యలో వర్షం నీటిని కట్ట బలహీనంగా ఉందనే నెపంతో చెరువు నీటిమట్టాన్ని తగ్గించటానికి చెరువు కళింగను సైతం పగుల కొట్టి నీటిని కిందికి వదిలే విధంగా చేశారు. గండిపడిన ప్రాంతంలో తాత్కాలిక మట్టి కట్ట నుంచి ఊటనీరు దిగుతుండడంతో కొప్పువెలమపేట ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ముంచుకొస్తున్న మొంత తుఫాన్

– విద్యుత్ సిబ్బందిని అలర్ట్ చేస్తున్న దొనకొండ మండల విద్యుత్ శాఖ

– ఏ ఇ షేక్ నాగూర్ షరీఫ్



దొనకొండ అక్టోబర్ 27.పల్నాటి సాక్షి దొనకొండ మండల ప్రజలకు సలహాలు సూచనలు జాగ్రత్తలు. మొంత తుఫాను దృశ్య ప్రజలందరూ అత్యంత జాగ్రత్తగా ఉండాలి.ఏమైనా సమస్య అనిపిస్తే ఎప్పటికప్పుడు విద్యుత్ సిబ్బందితో మాట్లాడుతూ ఉండండి.విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ఫార్మర్లకు దూరంగా ఉండాలి.ఏమైనా విద్యుత్ స్తంభాలు పడిపోయిన గాని కరెంటు వైర్లు ఏమైనా తెగిపడినా గాని వాటిని ఎవరు తాకరాదు.కరెంటు లైన్లపై చెట్లు కానీ కొమ్మలు కానీ ఫ్లెక్సీలు గాని వడిన యెడల విద్యుత్ సిబ్బందికి తొలి తెలియపరచగలరు.కరెంటుకు సంబంధించి ఏ సంఘటన జరిగిన వెంటనే మీకు సంబంధించిన సబ్ స్టేషన్కు గాని విద్యుత్ సిబ్బంది గాని తెలియచేయపరచగలరు. దొనకొండ మండల ప్రజలందరూ కరెంటుతో అత్యంత అప్రమత్తంగా ఉండండి మరియు విద్యుత్ శాఖకు సహకరించండి

# ముంతా తుఫాన్ ప్రభావం పై ఏలేరు ప్రాజెక్ట్ కమిటీ అత్యవసర సమావేశం



కాకినాడ జిల్లా పెద్దాపురం, జగ్గంపేట, కిర్లంపూడి / అక్టోబర్ 27: పల్నాటి సాక్షి ప్రతినిధి ముంతా తుఫాన్ ప్రభావంతో ఏలేరు పరివాహ ప్రాంతాలలో తీసుకోవలసిన చర్యలు పై జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆదేశాలతో పెద్దాపురం ఇరిగేషన్ కార్యాలయంలో ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు అధ్యక్షతన జరిగిన అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఏలేరు వరదల కారణంగా ఏర్పాటు గండ్లు, గట్లు పటిష్టపరిచేందుకు పనులకు సంబంధిత నీటి సంఘం వారి సమన్వయంతో చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా గండ్లు, గట్లు పట్టిష్టపరిచేందుకు ఇసుక, సంచులు ఓకే రా సామాగ్రి రెవెన్యూ శాఖ వారి ద్వారా సరఫరా చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ వారిని కోరడం జరిగిందని అన్నారు. ఏలేరు ప్రాజెక్టు నుండి దిగువకు నీటిని విడుదల చేసినప్పుడు ఏలేరు ఇన్ఫ్లో పరిగణలోకి తీసుకుని తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరడమైనది. ఎప్పటికప్పుడు సంబంధిత నీటి సంఘం ద్వారా రైతులను సమన్వయం చేసుకుని తీసుకోవాల్సిన చర్యలపై చర్చించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూషన్ కమిటీ ప్రెసిడెంట్లు సోము సత్యనారాయణ, గణపతిరాజు వెంకట సుబ్బరాజు, వేదుళ్ళ రాజశేఖర్, నీలం శ్రీనివాస్, ప్రాజెక్ట్ డి ఈ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్లివిరిసిన కార్తీక శోభ





రెంటచింతల, పల్నాటి సాక్షి : భక్తి, ఆరాధన, ఆధ్యాత్మికతతో నిండిన కార్తీక తొలి సోమవారం పురస్కరించుకొని మండల వ్యాప్తంగా పలు శివాలయాలు, వైష్ణవాలయాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో అభిషేకాలు, పూజలు నిర్వహించారు. భక్తులు వెలిగించిన కార్తీక దీప కాంతులు , శివనామస్మరణలు, శివారాధనలతో అంతటా కార్తీక శోభ వెల్లివిరిసింది. కార్తిక మాసంలో తొలి సోమవారం కావడంతో తెల్లవారుజాము నుంచే ఆలయాల వద్ద భక్తుల సందడి నెలకొంది. కార్తీక సోమవారం పవిత్ర దినంగా భావించిన భక్తులు గంగా స్నానం చేసి, భక్తి భావంతో శివాలయాలు, విష్ణుమందిరాలను దర్శించారు. కుటుంబ సమేతంగా సత్రశాల శైవక్షేత్రానికి వచ్చిన భక్తులు పవిత్ర కృష్ణా నదిలో పుణ్యస్నానాలు ఆచరించి పరమేశ్వరునికి పాలు, తేనె, బెల్లం, నీరు, బిల్వ దళాలతో అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయాల్లో పురాణ పఠనం జరిగింది. సాయంత్రం భక్తజనం ఆలయాల్లో దీపం పెట్టి స్వామివారికి నైవేద్యం సమర్పించి స్తుతించారు. ఈ సందర్భంగా ఆలయాలు దీపాల కాంతులతో దేదీప్యమానంగా కాంతులీనాయి.

# లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి – సిడిపిఓ



పర్చూరు పల్నాటి సాక్షి అక్టోబర్ 27, పర్చూరు మండలం తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో నాగులపాలెంలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు సిడిపిఓ సుభద్ర, పంచాయతీ కార్యదర్శి రాకేష్ తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అవసరమైతే ఇళ్ల నుంచి బయటకు రావాలని సూచించారు. మూడు రోజులపాటు సరిపడ నిత్యవసర సరుకులను అందుబాటులో ఉంచుకోవాలని వారుతెలిపారు.

# పునరావాస కేంద్రాలకు లోతట్టు ప్రాంత ప్రజలను తరలింపు..



కారంచేడు పల్నాటి సాక్షి అక్టోబర్ 27, కారంచేడుమండలం కిష్ట కాలువ కట్టపై నివాసం ఉంటున్న ప్రజలను తుఫాను హెచ్చరిక నేపథ్యంలో పోలీస్ రెవెన్యూ అధికారులు పునరావాస కేంద్రాలకు తరలించారు. గ్రామాలలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరికి ఇబ్బంది కలిగిన వెంటనే ఎమ్మార్వో కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నాగరాజు, ఎస్సై ఖాదర్ బాషా, అధికారులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్ లో పేదలకు ఉచిత అన్నదానం నిర్వహించిన

## – జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్





కాకినాడ జిల్లా / జగ్గంపేట అక్టోబర్ 27:పల్నాటి సాక్షి ప్రతినిధి స్థానిక కాకినాడ రోడ్ లోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత నాలుగు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ కు ఈ వారం జగ్గంపేట గ్రామానికి చెందినఈవారం అన్న క్యాంటీన్ దాత జుజ్జవరపు శ్రీనివాస్ చౌదరి బుజ్జి దంపతులు ఆర్థిక సహాయంతో పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేటమండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు ముఖ్యఅతిథిగా హాజరై పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా టిడిపి యువనేత పాలచర్ల నాగేంద్ర చౌదరి మాట్లాడుతూగత నాలుగున్నర సంవత్సరాలుగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వారం అన్న క్యాంటీన్ శ్రీనివాస్ చౌదరి ఆర్థిక సాయంతో అన్న క్యాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించామని, తొందరలోనే జగ్గంపేటలో ప్రభుత్వఅన్న క్యాంటీన్ ఏర్పాటు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, టిడిపి యువనేత పాలచర్ల నాగేంద్ర చౌదరి, పాంద్రంగి రాంబాబు, మండపాక అప్పన్న దొర, వేములకొండ జోగారావు, దేగల సత్తిబాబు, దాపర్తి సీతారామయ్య, నండ్ల చిరంజీవి, ఎండి కాజా, షేక్ వల్లి, పుర్రె వీరబాబు, అప్పాజీ, కే చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# ముంతా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు లో పాల్గొనడానికి – హిందూ బంధువులు కదిలి రావాలి

– భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి



కాకినాడ జిల్లా / అక్టోబర్ 27: పల్నాటి సాక్షి ప్రతినిధి తెలుగుదేశంయువనాయకులు సత్య సనాతన గో సంరక్షణ పరిషత్ అధ్యక్షులు భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు, పాలచర్ల నాగేంద్ర చౌదరి ముంతా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు పాల్గొనాలని పిలుపునిచ్చి మాట్లాడుతూ హిందూ బంధువులారా, మన కాకినాడ జిల్లాలో తుఫాను ప్రభావం పెరుగుతుంది, ఏలేరు కాలువ ఉద్రిక్తంగా ప్రవహిస్తుంది, కాలవ పరిసర ప్రాంతాలు ముంపుకి గురయ్యే అవకాశాలు ఉన్నాయి, ఈ పరిస్థితిలో తుఫాను ప్రభావం వల్ల ఎక్కడ అసౌకర్యం కలిగిన, మన హిందూ బంధువులందరూ వాలంటీర్లుగా స్వచ్ఛందంగా సేవ చేయడానికి సిద్ధంగా ఉండాలి, మానవసేవే మాధవసేవ అనుకుని, మానవత దృక్పథంతో ప్రతి ఒక్క హిందూ బంధువులు సేవలు అందించవలసిన అవసరం ఎంతో ఉంది, ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండండి, ముఖ్యంగా మన కాకినాడ జిల్లా ఆర్ఎస్ఎస్, బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్, భారతీయ ధర్మ పరిషత్, మిగతా మన హిందూ సంస్థలు అందరూ కూడా సేవలు అందించడానికి ముందుకు రావాలని ఈ సందర్భంగా కోరుతున్నాను అని నాగేంద్ర చౌదరి అన్నారు.

# వాకర్స్ అసోసియేషన్ సేవలు అభినందనీయం ప్రిన్సిపాల్ డాక్టర్, మురళి





చీరాల పల్నాటి సాక్షి అక్టోబర్ 27, చీరాల ఎన్. ఆర్. పి. ఎం. హై స్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకింగ్ సభ్యుల సహకారంతో సేవా కార్యక్రమాల్లో భాగంగా సోమవారం వై, ఎ, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల యందు ఆడిటోరియం లో విద్యార్థినులు కూర్చునుటకు 50 కుర్చీలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా, ఎన్,మురళీ మాట్లాడుతూ అడిగిన వెంటనే కుర్చీలు అందజేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం పోలుదాసు రామకృష్ణ మాట్లాడుతూ బాలికలు కింద కూర్చుంటున్నారని ప్రిన్సిపాల్ అడిగినే వెంటనే 50 కుర్చీలు అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ళ గురుప్రసాద్,నారాయణమూర్తి,డా, ఎన్,మురళీ,నాగ వీరభద్రాచారి,డా.బాబూరావు,వైస్ ప్రిన్సిపాల్ రత్నప్రభ,డా.కొండమ్మ, గుద్దంటి రమేష్,పుల్లయ్యనాయుడు,శ్రీను,రామారావు,తుకారాం,వాకింగ్ సభ్యులు,అధ్యాపకులు,స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# హలో దళిత చలో హైదరాబాద్.

– నవంబర్ 1వ తేదీన జరుగు దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన ను లక్షలాది మందితో జయప్రదం చేయండి



పల్నాటి సాక్షి: రామ కుప్పం రామకుప్పం హెడ్ కోటర్ నందు ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి అత్యవసర సమావేశం లో పాల్గొన్న. చిత్తూరు జిల్లా అధ్యక్షులు ఎంపీ ప్రకాష్ మాదిగ. మరియు ఎం ఎస్ పి కుప్పం కో ఇంచార్జ్ వెంకటేష్ మాదిగ.మాట్లాడుతూ సమ సమాజ నిర్మాత దళితుల ఆత్మగౌరవ ప్రదాత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అక్టోబర్ 7న సుప్రీంకోర్టు సాక్షిగా భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయి గారిపై జరిగిన పాషవిక అమానుష దాడిని ఖండిస్తూ దేశంలో ఎక్కడ నిరసన జరగని విధంగా వాహన జన సమీకరణ చేస్తూ చలో హైదరాబాదుకు బస్సులను సమకూర్చుకొని నవంబర్ ఒకటో తేదీన హైదరాబాదులో జరుగు దళితుల ఆత్మగౌరవ ప్రదర్శనకు మండలంలోని ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి అనుబంధ సంఘాలు అందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో కుప్పం గౌరవ అధ్యక్షులు పాపన్న మాదిగ. రామకుప్పం ఎం ఎస్ పి ఇన్చార్జ్ గోవింద మాదిగ. ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు.జయప్ప మాదిగ. శాంతిపురం మండల ఇంచార్జ్ రవీంద్ర మాదిగ. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్. ఎమ్మార్పీఎస్ యువసేన అధ్యక్షుడు పలని మాదిగ. రమేష్ మాదిగ. జి వెంకటేష్ మాదిగ. శంకర్ గణేష్. మణికంఠ. సుబ్రమణి. బాబు.ముని వెంకటప్ప. రంగప్ప. సెలవ రాజ్. తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రప్రభుత్వం చిత్తశుద్ధితో మెడికల్ కాలేజీ, హాస్పటల్ ప్రారంభించాలి

– గురజాల శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి



పల్నాటి సాక్షి పిడుగురాళ్ల : రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో మెడికల్ కాలేజీ, హాస్పటల్ ప్రారంభించాలన్నారు వైసీపీ మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి ఈ మేరకు మీడియాకు విడుదల చేసిన వీడియో సందేశంలో తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మా అభ్యర్థన మేరకు పిడుగురాళ్ల సమీపాన ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపట్టిన వైయస్సార్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీ, హాస్పిటల్ ని ప్రైవేటీకరణ చేయటానికి తిరస్కరించిన కేంద్ర ప్రభుత్వానికి అలాగే ఆ నిర్ణయానికి తలోగ్గి రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు ప్రభుత్వ మెడికల్ కాలేజీ గా కొనసాగించడానికి ముందుకొచ్చిందని దీనిని స్వాగతిస్తున్నాం అన్నారు. మంచి పని చేస్తున్న దాన్ని కొనసాగిస్తే ముమ్మాటికి మా అందరి సపోర్టు ఉంటుందన్నారు. 90 శాతం హాస్పిటల్, 60 శాతం కాలేజీ పూర్తయిందన్నారు. ఇటువంటి తరుణంలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం అడగటం, అది కుదరదని వాళ్లు సూచనాప్రాయంగా చెప్పటంజరిగిందన్నారు. ఇది మొత్తం నేషనల్ ప్రాజెక్ట్ జాతీయ పాలసీలో అనుగుణంగానే ఆరోజు జవహర్ రెడ్డి ద్వారా సుమారు 200 కోట్లు తీసుకువచ్చా మన్నారు. కేవలం ఆంధ్ర రాష్ట్రంలో మూడు కాలేజీలు మచిలీపట్నం, పాడేరు, పిడుగురాళ్ల కే ఆరోజు కేంద్ర ప్రభుత్వం శాంక్షన్ చేసిందన్నారు. కనుక దానికి తగ్గట్టే నేషనల్ పాలసీలో ఎక్కడ ప్రైవేటీకరణ లేదన్నారు. కాబట్టి దీన్ని కూడా కేంద్ర ప్రభుత్వం తిరస్కరించిందని, ఈరోజు రాష్ట్ర ప్రభుత్వమే దీన్ని పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. మంత్రి మాట్లాడటం చూసాం, త్వరలోనే దీన్ని పూర్తి చేయాలి, ఇప్పటికే ఆలస్యం అయింది. హాస్పటల్ పోయిన సంవత్సరం జూన్ మాసానికే పూర్తయింది. 100 పడకల హాస్పిటల్ రడీగా ఉంది. సంవత్సరం నర నుంచి ఎంప్లాయిస్ ను రెడీ చేసి ఉంటే, హాస్పిటల్ ఈ పాటికి రన్నింగ్ లోకి వచ్చేది. ప్రజలకు అందుబాటులోకి వచ్చేది. ఈరోజు ఆరోగ్యశ్రీ ఆగిపోయినా.. పల్నాడులో పేద ప్రజలకి వైద్య చికిత్సలు అందించగలిగే వాళ్ళం, కాలేజీ ఈ సంవత్సరానికి అడ్మిషన్ల లోకి వచ్చేవి, ఇప్పటికే ఆలస్యం అయింది సంవత్సరం ఉన్నార దయచేసి ఇప్పుడైనా సరే రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేసి , వచ్చే సంవత్సరం కల్లా దాన్ని అందుబాటులోకి తీసుకురావాల్సిందిగా డిమాండ్ చేస్తున్నారన్నారు. పిడుగురాళ్ల వైయస్సార్ మెడికల్ కాలేజీ, హాస్పటల్ ను ప్రైవేటీకరణ చేయకుండా తిరస్కరించినందుకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు.

# కటారివారిపాలెంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన – సీఐ, పి. శేషగిరిరావు



వేటపాలెం పల్నాటి సాక్షి అక్టోబర్ 27, వేటపాలెం మండలం తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలోకటారి వారిపాలెం గ్రామం సమీపంలోని ఎస్టి కాలనీ నందు కాలనీ వాసులకు నిత్యవసర సరుకులను రూరల్ సిఐ. పి. శేషగిరిరావు మరియు ఎస్సై పి జనార్దన్, అందించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అవసరమైతే బయటికి రావాలని సూచించారు. ప్రజలు భయాందోళనకు గురి కావద్దని తెలిపారు. అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు.

# వాసవి అన్నదాన సత్రం ఉపాధ్యక్షుడిగా భవనాసి యల్లారావు



పల్నాటి సాక్షి పిడుగురాళ్ల : పిడుగురాళ్ల పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ చైర్మన్ భవనాసి యల్లారావుకు వాసవి నిత్య అన్నదాన సత్రం ఉపాధ్యక్షుడిగా ఆదివారం పదవి బాధ్యతలు స్వీకరించారు. పల్నాడు జిల్లా ప్రముఖ శైవ క్షేత్రం అమరావతి లో అమరలింగేశ్వర దేవస్థానం సమీపంలో గల వాసవి నూతన కార్యవర్గం ఎంపిక జరిగింది. నూతన అధ్యక్షుడిగా గుంటూరు పట్టణానికి చెందిన టి రాంబాబు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గయ్యపేట శాసనసభ్యుడు శ్రీరామ్ తాతయ్య హాజరు కావటం జరిగింది. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ.. అన్నదాన సత్రంలో అన్ని వర్గాలకు అన్నదానం జరిగే విధంగా నూతన కార్యవర్గం చర్యలు తీసుకోవాలని సూచించారు. పేద విద్యార్థులకు విద్యాభ్యాసం కోసం ఆర్థిక సహకారం అందించటానికి ముందుండాలని కోరారు. రాజధాని అమరావతి నిర్మాణం శరవేగంగా జరుగుతుందని, ఆ రాజధానికి సమీపంలో ఉన్న సమీపంలో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన అమరలింగేశ్వర స్వామి దేవాలయం సమీపంలో ఉన్న ఈ అన్నదాన సత్రాన్ని అభివృద్ధి చేయటానికి తోడ్పాటు అందించటానికి సిద్ధంగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యుని పూలమాలతో, శాలువాతో కమిటీ సభ్యులు గ్రంధి కాంతారావు ( చైర్మన్ క్రేన్ గ్రూప్ ఆఫ్ కంపెనీ) , చిన్ని రామ సత్యనారాయణ ( ప్రెసిడెంట్ ఏపీ ఆర్యవైశ్య మహాసభ ) పేరూరు గాంధీ( ప్రెసిడెంట్ అన్నవరం ఆర్యవైశ్య సత్రం ) గోళ్ళ సుబ్రహ్మణ్యం ( శ్రీశైలం వాసవి అన్నదాన సత్రం చైర్మన్ ) ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణానికి చెందిన దేవరపల్లి శ్రీనివాసరావు, కొత్త రఘురామయ్య, గుండా గురవయ్య తదితరులు హాజరయ్యారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో 1వ తేదీన చలో హైదరాబాద్



పల్నాడు సాక్షి పిడుగురాళ్ల : జస్టిస్ బిఆర్ గవాయిపై దాడికి నిరసనగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో 1వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయిపై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి, అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని పల్నాడు జిల్లా ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి దుడ్డు రామకృష్ణ మాదిగ, ఎం ఈ ఎఫ్ జాతీయ నాయకులు దాసరి నాగయ్య మాస్టర్ డిమాండ్ చేశారు. గురజాల నియోజకవర్గ ఎం ఆర్ పి ఎస్ అధ్యక్షుడు మీసాల బాబు అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో నాయకులు మాట్లాడుతూ..ఈ దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలని భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నవంబర్ 1 వ తేదీన తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కారసాల విజయబాబు మాదిగ, ఎం ఇ ఎఫ్ నాయకులు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు మాతంగి సత్యానందం మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షురాలు దేవరకొండ సుశీల మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు వర్ల అగస్టీన్ మాదిగ, పిడుగురాళ్ల మండల అధ్యక్షుడు ఎల్ రాంబాబు మాదిగ, ఉపాధ్యక్షుడు వేల్పుల శీను మాదిగ, పిడుగురాళ్ల టౌన్ అధ్యక్షుడు రామ ఇజ్రాయిల్ మాదిగ, దాచేపల్లి మండల అధ్యక్షుడు జేఎంఎస్ బాబు మాదిగ, టౌన్ అధ్యక్షుడు అమరదీప్ మాదిగ, టౌన్ మహిళా అధ్యక్షురాలు రిబ్కా మాదిగ, ఎం.ఎస్.ఎఫ్. నాయకుడు మరి బాబు మాదిగ, గడ్డం సామేలు, ఓబులు మాదిగ, అగస్టీన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర



అనకాపల్లి,(పల్నాటి సాక్షి):అనకాపల్లి పట్టణం గవరపాలెం శ్రీ గౌరీ సంఘం అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప స్వామి మాలధారణ భక్తులకు పూజా దాతలు కొణతాల రమణఅప్పారావు,శరగడం ప్రకాష్,కొణతాల శ్రీను ఆధ్వర్యంలో 1000 మందికి ఉచిత అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర పాల్గొని ముందుగా శ్రీ అయ్యప్ప స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమము ప్రారంభించారు. ఈ సందర్భంగా మళ్ళ సురేంద్ర మాట్లాడుతూ కార్తీకమాసంలో గవరపాలెం గౌరీ సంఘం అయ్యప్ప స్వామి కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అయ్యప్ప భక్తులకు అన్నదానం నిర్వహించడం ఎంతో పుణ్యం అని ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న కమిటీ వారిని,మరియు దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొణతాల అప్పలరాజు,బుద్ధ రాజేష్,బీఎం నాయుడు,దాడి రామగోవింద్,పైలా గోపి,బీటీ కుమార్,నంద్యాల గణేష్,అధిక సంఖ్యలో అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

# తుఫాన్ ను సమర్ధంతంగా ఎదుర్కొంటాం..

– తుఫాన్ పునరావాస కేంద్రాలను పరిశీలించిన – ఎమ్మెల్యే కొండయ్య





చీరాల పల్నాటి సాక్షి అక్టోబర్ 27, తుఫాను హెచ్చరికల నేపథ్యంలో చీరాల నియోజకవర్గంలోని ప్రజలు ఎవ్వరూ ఆందోళన చెందవద్దని తుఫానును సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం అధికారులు సిద్ధంగా ఉన్నారని శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య అన్నారు. సోమవారం ఓడరేవు రామాపురం నాయనపల్లి కటారి వారి పాలెం అబ్దుల్ కలాం కాలనీ గ్రామంలోని పునరావాస కేంద్రాలను సందర్శించి ప్రజలు ఎవరు భయపడ వద్దని ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, చంద్రశేఖర్, ఎమ్మార్వో గోపికృష్ణ, ఏఎంసి చైర్మన్ కౌతవరపు జనార్ధన్, పోలీస్ సిబ్బంది, అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాలలో పురాణవాస కేంద్రాలు ఏర్పాటు : ఎంపీడీవో



వేటపాలెం పల్నాటి సాక్షి అక్టోబర్ 27, వేటపాలెం మండల వ్యాప్తంగా తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో రెవెన్యూ సిబ్బంది అప్రమత్తమయ్యారు. ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో ఎం రాజేష్ బాబు, ఎమ్మార్వో గీతా రాణి, ఆర్ ఐ, నాగార్జున, పంచాయతీ సెక్రెటరీ, లు అక్కయ్యపాలెం గ్రామంలో పలు కాలనీలో పర్యటించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు భయాందోళనకు గురి కావద్దని రెవెన్యూ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# ఎలాంటి వపరిస్థితుల నైనా ఎదుర్కోవడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. మంత్రి పార్థసారథి.



బాపట్ల జిల్లా ఇంచార్జ్, పల్నాటి సాక్షి (అక్టోబర్ 27): మొధా తుఫాన్ నేపథ్యంలో ఎలాంటి వపరిస్థితుల నైనా ఎదుర్కోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణశాఖ మంత్రి మరియు జిల్లా ఇన్ ఛార్జి మంత్రి శ్రీ కొలుసు పార్థసారథి అన్నారు. సోమవారం కలెక్టరేట్ లో జిల్లా ఇన్ ఛార్జ మంత్రి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ తుఫాను వల్ల ప్రజల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన చెప్పారు. గత రెండు రోజుల నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తుఫాను పరిస్థితులను ఎదుర్కోవడానికి అధికార యంత్రాంగా నికి ఆదేశాలు ఇచ్చారని ఆయన చెప్పారు. తుఫాను కాకినాడకు 580 కిలోమీటర్ల దూరంలో విశాఖపట్నానికి 590 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని ఆయన చెప్పారు. తుఫాను తీవ్రత కోనసీమ ప్రాంతంలో ఎక్కువగా ఉంటుందని ఆ ప్రాంతంలో తీరం దాటుతుందనేవాతావరణం శాఖ అంచనాలు ఉన్నాయని ఆయన చెప్పారు. తుఫాన్ వల్ల ప్రజలు ఇబ్బంది గురికాకుండా సహాయ చర్యలు చేపడానికి ప్రభుత్వం 19 కోట్ల రూపాయలు నిధులను ఇప్పటికే మంజూరు చేయడం జరిగిందని అని చెప్పారు. అవసరమైతే మరిన్ని నిధులను మంజూరు తినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన చెప్పారు. తుఫాను పరిస్థితులను ఎదుర్కోవడానికి ఎన్. డి.ఆర్.ఎఫ్ బలగాలను,క్విక్ రెస్పాన్స్ బృందాలను ప్రభుత్వం ఇప్పటికే తీరప్రాంత మండలాల కు పంపించడం జరిగిందని ఆయన చెప్పారు. ముంపునకు గురయ్యే ప్రాంతాలలో సహాయ చర్యలు చేపడానికి అవసరమై న పరికరాలను సిద్ధం చేయడం జరిగిందని ఆయన చెప్పారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చడానికి రిలీఫ్ క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన నిత్యవసర సరుకులు సిద్ధం చేయడం జరిగిందని ఆయన చెప్పారు. తుఫాన్ వల్ల ప్రజలు ఇబ్బంది పడకుండా డీజిల్ ఆయిల్, పెట్రోల్ నిల్వలు ఏర్పాటు చేయవలసిందిగా యాజమాన్యానికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఆయన చెప్పారు. వర్షాల వల్ల విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా పాఠశాల లకు విద్యాసంస్థలకు మూడు రోజులు సెలవు దినాలుగా ప్రభుత్వం ప్రకటించింద ని ఆయన చెప్పారు. గ్రామాల్లో ప్రజలకు ప్రతి మూడు గంటలకు ఒకసారి వాతావరణ పరిస్థితులను తెలియజేయాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలో తుఫాను ఎదుర్కోవ డానికి ప్రజలు కూడా ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు. తుఫాను ప్రభావం వల్ల జిల్లాలో రేపటినుండి విస్తారంగా వర్షాలు కురుస్తాయని అలాగే తీరం వెంబడి 100 నుంచి 120 కిలోమీటర్ల మేర ఈదురుగాలులు వీస్తాయని ప్రజలంద రూ సురక్షిత ప్రాంతాల కు వెళ్లాలని ఆయన కోరారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించ డానికి 470 పునరావాస కేంద్రాల ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ పాత్రికేయుల సమావేశంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్, తుఫాను పర్యవేక్షణ ప్రత్యేక అధికారి వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తిరువూరు పరిపూర్ణ ఆశ్రమంలో దాతృత్వం ప్రదర్శించిన తేరాల రామకృష్ణ ప్రసాద్ గారి కుటుంబం




పల్నాటి సాక్షి ప్రతినిధి/తిరువూరు తిరువూరు బైపాస్ రోడ్ సూర్య రెస్టారెంట్ సమీపంలో గల పరిపూర్ణ బాల బాలికల ఆశ్రమం నందు, స్వర్గీయ తేరాల లీలా రాజ మాణిక్యం రాణి గారి జ్ఞాపకార్థం, ఆమె భర్త రామకృష్ణ ప్రసాద్ గారు, కుమారులు రంజిత్ కుమార్ మరియు చైతన్య సంపత్ కుమార్ గార్లు చిన్నారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంలో ఆశ్రమంలోని చిన్నారులు రాజ మాణిక్యం రాణి గారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థించారు. కార్యక్రమంలో పరిపూర్ణ సేవా సంస్థ నిర్వాహకులు సిరికొండ నాగేశ్వరరావు (అభి), వరలక్ష్మి గార్లు పాల్గొని, దాతృత్వం ప్రదర్శించిన వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమం హృద్యమైన వాతావరణంలో సాగి, హాజరైన వారందరిలో మనసును తాకే భావోద్వేగాన్ని కలిగించింది.

## తిరువూరులో సిపిఐ ఆధ్వర్యంలో పేదల ఇంటి స్థలాల కోసం అర్జీల సమర్పణ




పల్నాటిసాక్షి ప్రతినిధి/ తిరువూరు పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు కేటాయించి, గృహనిర్మాణానికి ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేస్తూ తిరువూరులో కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ పార్టీ నాయకులు పేద ప్రజల తరపున అర్జీలు సేకరించి, పట్టణ ఎమ్మార్వో నాగమణి గారిని కలసి సమర్పించారు. ఈ సందర్భంగా పేదల సమస్యలను వివరించిన నాయకులు, గ్రామాల్లో పేదలకు మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్ల ఇళ్ల స్థలాలు కేటాయించడంతో పాటు గృహనిర్మాణానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సభ్యులు తూము కృష్ణయ్య మాట్లాడుతూ, "ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయకపోతే తీవ్ర స్థాయిలో ఉద్యమాలు చేపడతాం" అని హెచ్చరించారు. పేదలకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిలుకూరి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ కార్యదర్శి ఎస్కే నాగుల్ మీరా, పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్, ఎస్కే సుభాని, పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.తిరువూరులో సిపిఐ ఆధ్వర్యంలో పేదల ఇంటి స్థలాల కోసం అర్జీల సమర్పణ పల్నాటిసాక్షి ప్రతినిధి/ తిరువూరు పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు కేటాయించి, గృహనిర్మాణానికి ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేస్తూ తిరువూరులో కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ పార్టీ నాయకులు పేద ప్రజల తరపున అర్జీలు సేకరించి, పట్టణ ఎమ్మార్వో నాగమణి గారిని కలసి సమర్పించారు. ఈ సందర్భంగా పేదల సమస్యలను వివరించిన నాయకులు, గ్రామాల్లో పేదలకు మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్ల ఇళ్ల స్థలాలు కేటాయించడంతో పాటు గృహనిర్మాణానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సభ్యులు తూము కృష్ణయ్య మాట్లాడుతూ, "ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయకపోతే తీవ్ర స్థాయిలో ఉద్యమాలు చేపడతాం" అని హెచ్చరించారు. పేదలకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిలుకూరి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ కార్యదర్శి ఎస్కే నాగుల్ మీరా, పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్, ఎస్కే సుభాని, పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీశైలం మల్లన్న సేవలో జ్యోతుల నవీన్ దంపతులు



జగ్గంపేట: పల్నాటి సాక్షి ప్రతినిధి కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులు సోమవారం శ్రీశైలం మల్లన్న దర్శనం చేసుకున్నారు.వేకువ జామున శ్రీశైలం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి భ్రమరాంబిక అమ్మవార్లను దర్శించుకున్నారు. మల్లన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులను తీర్చుకున్నారు. అంతకు ముందు స్వామి, అమ్మవార్ల దర్శనార్థం ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న వీరికి ఆలయ అర్చకులు, అధికారులు ఘనస్వాగతం పలికారు. అనంతరం శ్రీ స్వామి వారి దర్శనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం వేద ఆశీర్వచన మండపంలో వేద పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి, అమ్మవార్ల శేష వస్త్రాలు, లడ్డూ, కుంకుమ ప్రసాదాలను వీరికి ఆలయ అధికారులు అందజేశారు. పరమేశ్వరుడి కృపాకటాక్షాలతో ముంతా తుఫాన్ ప్రజలకు ఏ విధమైన ఇబ్బంది కలిగించకుండా తీరం దాటాలని కోరుకున్నామని నవీన్ లక్ష్మీదేవి దంపతులు తెలియజేశారు.

## కలిదిండి ఏఎంసీ మాజీ చైర్మన్ గొరిపర్తి సుబ్బారావుకి నివాళులర్పించిన మంత్రి కొలుసు పార్థసారథి ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ



కైకలూరు ( పల్నాటి సాక్షి ప్రతినిధి ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గొరిపర్తి సుబ్బారావు గారి పెదకర్మ కార్యక్రమంలో మంత్రివర్యులు కొలుసు పార్థసారథి ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణ పాల్గొని నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆంద్రాజు శ్రీనివాసరావు మాజీ ఎంపీపీ వలవల రామారావు మాజీ ఆత్మ చైర్మన్ చెన్నంశెట్టి శ్రీనివాస్ కైకలూరు మాజీ జెడ్పిటిసి బొమ్మనబోయిన విజయలక్ష్మి అమజాల బాబులు వెంకటాపురం శ్రీహరి మరియు ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు

## సత్య దేవుని మాలాధారణ ఎంతో పుణ్యఫలం -సత్య దీక్ష ప్రచారకర్త నల్లమిల్లి కృష్ణబాబు





ఏలేశ్వరం,(పల్నాటి సాక్షి): అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి మాలాధారణ ఎంతో పుణ్యఫలం అని సత్య దీక్ష ప్రచారకర్త నల్లమిల్లి కృష్ణబాబు అన్నారు.ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలో ఏలేశ్వరం,లింగంపర్తి,భద్రవరం, ఏలూరు,ప్రత్తిపాడు,బూరుగుపూడి తదితర గ్రామాల నుండి వచ్చిన భక్తులు స్థానిక సత్యనారాయణ స్వామి వారి ఆలయంలో సత్యదీక్షలను స్వీకరించారు.ఈ సందర్భంగా నల్లమిల్లి కృష్ణబాబు మాట్లాడుతూ 52 మంది సత్యదీక్ష మాలధారణ ధరించినారని,ముందుగా సత్య స్వాములచే చక్రవర్తుల రాఘవాచార్యులు,అర్చకులు సత్యనారాయణ ఆచార్యులు నరసింహమూర్తి ఆచార్యులు,సత్య స్వాములచే గణపతి పూజ సత్యనారాయణస్వామి వారి పూజ,అభిషేకం చేసి భక్తులకు సత్య దీక్ష మాలలను ధరింపజేశారు.అన్నవరం దేవస్థానంలో నవంబర్ 12వ తేదీన సాయంత్రం 6 గంటల నుండి పడిపూజ,13వ తేదీన స్వామివారి మఖ నక్షత్రం రోజున ఉదయం నుండి మాల విరమణ జరుగుతున్నదని సత్య స్వాములకు కృష్ణబాబు తెలియజేశారు.సత్య దీక్ష స్వీకరించిన వారిలో అలమండ పెద్దచలమయ్య,వనుములేటి అర్జునరావు,దాడిశెట్టి శేషగిరి దొడ్డిపట్ల సుబ్బారావు,కర్రెడ్ల లక్ష్మీదేవి తదితరులు ఉన్నారు.

## మొంథా తుపాను ప్రభావం దృష్ట్యా ప్రజల భద్రత కోసం జిల్లా పోలీస్ యంత్రాంగం సిద్ధం

- ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు.,ఐపీఎస్
- సింగరాయకొండ పాకల బీచ్‌ను పరిశీలించిన జిల్లా ఎస్పీ






ఒంగోలు అక్టోబర్ 27.పల్నాటి సాక్షి మొంథా తుఫాన్ ను ఎదుర్కొనేందుకు ప్రత్యేక పోలీసు బలగాలు ఏర్పాటు. బృందాలకు అవసరమైన అత్యవసర లైటింగ్ పరికరాలు, లైఫ్ జాకెట్లు, టార్చ్‌లైట్లు, తాళ్లు అందజేత మొంథా తుఫాను దృష్ట్యా ప్రజల భద్రత కోసం జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉందని ప్రకాశం జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సోమవారం సింగరాయకొండ పాకల బీచ్, పరిసర ప్రాంతాలను సందర్శించి పరిస్థితులను సమీక్షించారు. బే వాచ్ టవర్ ద్వారా సముద్ర స్థితిని పరిశీలించిన ఎస్పీ, అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి పలు సూచనలు తెలియచేసారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తుఫాను దృష్ట్యా ముందస్తు చర్యలు చేపట్టగా, జిల్లా పోలీస్ శాఖ కూడా పూర్తి సన్నద్ధతలో ఉందని తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం భారీ వర్షాలతో పాటు ఈదురు గాలులు వీచే అవకాశం ఉందన్నారు. జిల్లాలో తుఫాను ప్రభావం ఎక్కువగా ఉండే సుమారు 20 రెవిన్యూ గ్రామాలను గుర్తించామని, అక్కడ స్థానిక పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారని తెలిపారు. ఇతర సబ్‌డివిజన్ల నుండి అదనపు సిబ్బందిని కేటాయించినట్లు తెలిపారు. తుఫాను సమయంలో చెట్లు విరిగిపోవటం, నీరు నిల్వలు ఏర్పడే ప్రాంతాల్లో చర్యలు తీసుకునేందుకు జెసిపీలు, ట్రాక్టర్లు, క్రేన్‌లు, దోజర్లు, రోపులు, కట్టర్లు, అలాగే రూఫ్స్, డ్రాగన్ లైట్స్ వంటి అత్యవసర పరికరాలు సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు. సముద్ర తీర గ్రామాల సర్పంచులతో పాటు ప్రజలు మాట్లాడి, వారిని సమన్వయం చేసుకుంటూ, అవసరమైతే గజ ఈతకాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లకూడదని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో నివసించే వారు, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉండేవారు, అధికారులు ఏర్పాటు చేసిన సురక్షిత శిబిరాలకు వెంటనే వెళ్లాలని సూచించారు. జిల్లా ఎస్పీ ప్రజలకు భరోసా కల్పిస్తూ, తుఫాను సమయంలో ఎక్కడైనా ఇబ్బంది తలెత్తితే జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖ తక్షణమే స్పందించి సహాయం అందిస్తుందన్నారు.జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో స్థానిక పోలీసులకు, డయల్ 112, పోలీస్ వాట్సప్ నెంబర్ 9121102266 సమాచారం అందించాలన్నారు. జిల్లా ఎస్పీ ఎఆర్ డిఎస్పీ కె.శ్రీనివాసరావు, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర, సింగరాయకొండ సీఐ హాజరత్తయ్య, కనిగిరి సిఐ ఖాజావలి, ఎస్సై మహేంద్రా, టంగుటూరు ఎస్సై నాగమలేశ్వరరావు, మెరైన్ ఎస్సై ఈశ్వరయ్య, ఇతర శాఖల అధికారులు మరియు సిబ్బంది ఉన్నారు.

## కిర్లంపూడి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా కార్తీక వన సమారాధన





కిర్లంపూడి,(పల్నాటి సాక్షి): మండల కేంద్రమైన కిర్లంపూడి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఏఎన్ఎల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మొదటి కార్తీక సోమవారాన్ని పురస్కరించుకుని కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు నైదాన బాబ్జి ( రఘు) ఆధ్వర్యంలో వాకర్స్ క్లబ్ గౌరవ అధ్యక్షులు,నీటిపారుదల శాఖ విశ్రాంత ఉద్యోగి పెంటకోట మూర్తి ఆర్థిక సౌజన్యంతో ఏర్పాటుచేసిన ఈ కార్తీక సమారాధన కార్యక్రమానికి శ్రీ కొక్కొండ రామ శేషగిరిరావు పంతులు ప్రభుత్వ ఉన్నత పాఠశాల వాకర్స్ క్లబ్ సభ్యులతోపాటు కిర్లంపూడి,చిల్లంగి, జగపతినగరం గ్రామాలకు చెందిన పలువురు అయ్యప్ప స్వాములు,పత్రికా విలేకరులు, యూనియన్ బ్యాంక్ సిబ్బంది, అధిక సంఖ్యలో పాల్గొని కార్తీక మొదటి సోమవారాన్ని పురస్కరించుకుని అన్న ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు పెంటకోట మూర్తి,నైదాన బాబ్జి, పలువురు వాకర్స్ కబ్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్తీక వన సమారాధన కార్యక్రమానికి అధిక సంఖ్యలో విచ్చేసి అన్న ప్రసాదాలు స్వీకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు,సీనియర్ రాజకీయ నాయకులు ఎస్ ఎస్ రాంకుమార్,సీనియర్ విశ్రాంత వైద్యాధికారి ఎం తిరువెంగళాచార్యులు,వైస్ ఎంపీపీ బొద్దేటి గణపతి,మండల బిజెపి పార్టీ ప్రెసిడెంట్ శరకణం రాజబాబు,బిల్లకుర్తి శివాజీ మళ్ల నాగు,శరకణం తాతాజీ,ఎల్లపు నానాజీ,దాడి పెద బుజ్జి,గొడే, శేఖర్,గొడే బుజ్జి,శరకణం సంతోష్,పలువురు వాకర్స్ క్లబ్ సభ్యులు,మహిళలు పాల్గొన్నారు

# సూపర్ జీఎస్టీ పేరుతో పాలకులు చేస్తున్న సూపర్ మోసాన్ని ప్రజలకు వివరిద్దాం..

– దొనకొండ.సి పి యం నేతల డిమాండ్




దొనకొండ అక్టోబర్ 27.పల్నాటి సాక్షి ప్రజలు నిత్యం వాడుకునే ఏ ఏ వస్తువుల ధరలు తగ్గాయో పాలకులు చెప్పాలని సిపిఎం నేతల డిమాండ్. ఒకవైపు ప్రజల కొనుగోలు శక్తి తగ్గింది. మరోవైపు దేశ ఆర్థిక వ్యవస్థ మందగమనంలో ఉంది.వీటితో పాటు బీహార్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే బిజెపి సూపర్ జీఎస్టీతో పండగ చేసుకోమంటున్న నాటకం ఆడుతున్నది.ప్రజలను మభ్యపుచ్చి, మాయ చేస్తున్న బిజెపి మాటలకు రాష్ట్రంలోని కూటమి పాలకులు భజన చేయడం సిగ్గుచేటని సిపిఎం నాయుకులు కంకణాల ఆంజనేయులు, చిరుపల్లి అంజయ్య విమర్శించారు.

# మంతా తుఫాన్ ప్రభావం వలన జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

– జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి టి వెంకటేశ్వర్లు.



ఒంగోలు అక్టోబర్ 27.పల్నాటి సాక్షి ప్రకాశం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ రాజబాబు ఆదేశములు ప్రకాశం జిల్లా, వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి. టి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మొంథా తుఫాన్ ప్రభావం ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి వాతావరణ శాఖ తాజా సమాచారం ప్రకారం, అక్టోబర్ 27 నుండి 28 వరకు 'మొంథా' తుఫాన్ ప్రభావం ప్రకాశం జిల్లా పై ఉండే అవకాశం ఉంది.ఈ రెండు రోజులపాటు అతి భారీ వర్షాలు, బలమైన గాలులు సంభవించే అవకాశమున్నందున, ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ ప్రకాశం జిల్లా ప్రజలను కోరినారు కలెక్టర్ ముఖ్య సూచనలు ఇంటికే పరిమితం అవ్వండి అత్యవసర పరిస్థితులు తప్ప, ఎట్టి పరిస్థితుల్లోనూ వర్షంలో బయటకు వెళ్లవద్దు. అనవసర ప్రయాణాలు పూర్తిగా మానుకోండి.పిల్లల భద్రత తల్లిదండ్రులు తమ పిల్లలను పర్యవేక్షించి, నీరు చేరిన ప్రాంతాలు, వాగులు, వంకలు, చెరువులు వంటి ప్రదేశాల దగ్గరికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. జల ప్రమాద హెచ్చరిక:వాగులు, వంకలు, నదులు ప్రస్తుతం ప్రమాదకర స్థాయిలో ఉన్నాయి. సరదాగా ఈత, స్నానం కోసం నీటిలో దిగకూడదు. ఈ విధంగా ప్రాణాలను ప్రమాదంలో పెట్టుకోవద్దు. సురక్షిత ప్రాంతాలకు తరలింపు గ్రామాల్లో శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించే వారు వర్షాల సమయంలో ఆ ఇళ్లలో ఉండకూడదు.అధికారులు సూచించినప్పుడు వెంటనే పునరావాస కేంద్రాలు లేదా బంధువుల ఇళ్లకు తరలివెళ్లండి. అవసరమైన ఆహార పదార్థాలు, తాగునీరు, టార్చ్ లైట్లు, మందులు మొదలైనవి ముందుగానే సిద్ధం చేసుకోండి. అత్యవసర సహాయం కోసం:– ఏదైనా ప్రమాదం గమనించిన , విద్యుత్ వైర్లు తెగిపడిన చెట్టు కూలిన నీరు ఇళ్లలోకి చేరిన వెంటనే సమాచారం ఇవ్వండి తుఫాను అత్యవసర సంప్రదింపులు అంబులెన్స్ కోసం 108 మరియు 102 మరియు 104 సేవలకు డాక్టర్ పి. హేమంత్ యాన్.టి.ఆర్ వైద్యసేవ ప్రకాశం జిల్లా డి.సి. మొబైల్ నెంబర్ 9618202424 కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల్లో భయాందోళనలు సృష్టించే విధంగా, తుఫాన్ తీవ్రతపై తప్పుడు సమాచారం లేదా వదంతులు సోషల్ మీడియాలో (వాట్సావ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ మొదలైనవి) పంచుకునే వ్యక్తులపై జిల్లా పోలీస్ శాఖ కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటుంది.ఈ విపత్తు సమయంలో ప్రజలు బాధ్యతాయుతంగా ఉండి, అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మాలి.ప్రజల భద్రతే మాకు అత్యంత ప్రాధాన్యత.ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, అధికారుల సూచనలను కచ్చితంగా పాటించి, సహకరించగలరని ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజా బాబు విజ్ఞప్తి చేశారు.

# మొంథా తుఫాను కారణంగా ప్రజలు జాగ్రత్తగా ఉండాలి




కనిగిరి పల్నాటి సాక్షి మొంథా తుఫాన్ కారణంగా అధికంగా వర్షాలు, గాలులు వీచే అవకాశం ఉన్న తరుణంలో కనిగిరి పట్టణంలో ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర సన్నాహక చర్యలు చేపట్టామని మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని కొత్తూరు, పామూరు బస్టాండ్, గార్లపేట రోడ్డు, శివ నగర్ కాలనీ, ఓల్డ్ ఏజ్ హోమ్ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమీషనర్ కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాతావరణశాఖ వారి సూచనల మేరకు జిల్లా కలెక్టర్ రాజాబాబు ఆదేశాలనుసారం కనిగిరి మున్సిపల్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన సూచనలను అనుసరించి ప్రత్యేక సిబ్బందిని విధులలో కేటాయించామని పట్టణ ప్రజలు ఎటువంటి అత్యవసర పరిస్థితులలోనైన పురపాలక సంఘ కార్యాలయము నందు మరియు ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ కు సమాచారం ఇవ్వవలసినదిగా తెలిపారు. మొంథా తుఫాన్ ముందస్తు నివారణ చర్యలు,అత్యవసర సహాయక చర్యలు చేపట్టుటకు మునిసిపల్ సిబ్బంది నెంబర్లను సంప్రదించాలన్నారు. జూనియర్ అసిస్టెంట్ 9700727807, హెల్త్ అసిస్టెంట్ 7893114370 పట్టణ ప్రజలు అత్యవసర సహాయక చర్యల కొరకు వినియోగించుకోవాలన్నారు. కనిగిరి పురప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప గృహాలను విడిచి బయటకు రాకూడదని కమీషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# రాబోవు తుఫాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, పునరావాస కేంద్రాలకు వెళ్లాలి.



కర్లపాలెం పల్నాటి సాక్షి ప్రతినిధి అక్టోబర్ 27 ప్రభుత్వ హెచ్చరికలను పాటిస్తూ లోతట్టు ప్రాంతాల్లో ఉన్నవారు పునరావస కేంద్రాలకు వెళ్లాలని కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇనకొల్లు పోలీసు రావు అన్నారు సోమవారం ఆయన, రెడ్ క్రాస్ ప్రతినిధులు మండల పరిధిలో ఉన్న లోతట్టు ప్రాంతాలలో సందర్శించి వారిని సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారికి ఆహార పదార్థాలు అందించారు.మరియు ఆయన మాట్లాడుతూ ఈరెండు రోజులు ప్రజలు ప్రయాణాలు చేయవద్దని ఆహార పదార్థాలు, త్రాగునీటిని జాగ్రత్తపరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధి మందపాటి పరమానంద కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చిల్లంగి శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయానికి పోటేత్తిన భక్తులు



కిర్లంపూడి,పల్నాటి సాక్షి పవిత్ర కార్తీక మాసం మొదటి సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం చిల్లంగిలో వేంచేసియున్న శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి,శ్రీ అష్టలక్ష్మి అమ్మవారి ఆలయాలు శివనామస్మరణతో మార్మోగాయి.ఓం నమఃశివాయ,హరహర మహా దేవ శంభో శంకర అంటూ భక్తులు భక్తి శ్రద్ధలతో భోళా శంకరుని భక్తి శ్రద్ధలతో పుజించారు.ప్రసిద్ధిగాంచిన ఈ దేవాలయాల్లో తెల్లవారుజామునుండే విశేష సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలి వచ్చి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు.వేద పండితులు ఆరాధ్యుల లక్ష్మీనరసింహమూర్తి శర్మ,సోమయాజుల భరత్ శర్మ ఆధ్వర్యంలో స్వామి వారికి పంచా మృతాలతో అభిషేకాలు నిర్వహించారు.అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మహిళలు కార్తీక దీపాలను వెలిగించారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఏవిధమైన అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశారు.

# మొంథా తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి– అలమండ సత్యవతి సత్యవతి



ఏలేశ్వరం,(పల్నాటి సాక్షి): మొంథా తుఫాన్ నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారుల సూచనలు తప్పక పాటించాలని ఏలేశ్వరం నగర పంచాయతీ చైర్మన్ అలమండ సత్యవతి చలమయ్య అన్నారు.తుఫాన్ కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని,ఇప్పటికే వాతావరణ శాఖ అధికారులు తెలిపారన్నారు.ముఖ్యంగా ఏలేశ్వరం నగర పంచాయతీలో అత్యవసరమైతే తప్ప తుఫాన్ సమయంలో ప్రజలు బయట తిరగొద్దని చైర్మన్ సత్యవతి చలమయ్య కోరారు.ఏలేరు జలాశయం నుండి తుఫాన్ కారణంగా ఏలేరు కాలువ ద్వారా ఇప్పటికకే సుమారు 5వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారని అన్నారు.ఈ తరుణంలో అప్పన్నపాలెం బ్రిడ్జి వద్ద ప్రమాదకర పరిస్థితి తలెత్తుతుందని,సమీప ప్రజలందరూ కృంగిన బ్రిడ్జి వద్దకు వెళ్ళకుండా జాగ్రత్త వహించాలని కోరారు.తుఫాను తీరం దాటే సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని,భారీ నుంచి అతిభారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిక జారీ నేపథ్యంలో జాగ్రత్త వహించాలన్నారు.ఏలేశ్వరం నగర పంచాయతీ ప్రాంతాలలో ప్రజలందరూ తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు వహించాలని ఈ సందర్భంగా కోరారు.

# 'మొంథా' తుఫాన్ పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి–తుఫాన్ ప్రత్యేక అధికారి అరుణ బాబు



పల్నాటి సాక్షి నాయుడుపేట ప్రతినిధి మొంథా'తుఫాన్ పట్ల నిర్లక్ష్యం వహించకుండా అధికారులు,సిబ్బంది మరో మూడు రోజులు పాటు అప్రమత్తంగా ఉండాలని తుఫాన్ ప్రత్యేక అధికారి అరుణ బాబు సూచించారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఎటువంటి ఇబ్బంది కలిగినా తహసిల్దార్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నంబర్లను సంప్రదించాలని ప్రజలకు సూచించారు.సోమవారం నాయుడుపేట తహసిల్దార్ కార్యాలయంలో సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మయి,నాయుడుపేట తహసిల్దార్ ఎం రాజేంద్ర, మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా,సీఐ బాబి లతోపాటు రెవిన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే 3 రోజులు వర్షాలు ఎక్కువగా వస్తాయని తెలిపారు.వర్షాల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. శిథిలావస్థకు చేరుకున్న ఇండ్లలోను, కూలిపోయే చెట్ల కింద ఉండొద్దని, విద్యుత్ స్థంబాల చెంతకు వెళ్లొద్దని ప్రజలకు సూచించారు.ప్రజలందరూ వీలైనంత వరకు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని తెలిపారు. నీరు నిలిచే ప్రాంతాలకు,అండర్ బ్రిడ్జిలు వద్దకు వెళ్ళవద్దని తెలిపారు.పడిపోయే చెట్లు, కూలిపోయే భవనాలు ఉంటే అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు.పునరావాస కేంద్రాల్లో నీరు,ఆహారం,వసతి ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వ సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అధికారులు,సిబ్బంది అందించే సూచనలు,సలహాలు పాటించి సురక్షితంగా ఉండాలని తెలిపారు.

# చీరాల లోతట్టు ప్రాంతాలను పునరావస కేంద్రాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే





చీరాల పల్నాటి సాక్షి అక్టోబర్ 27, మొంథా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డా, వి. వినోద్ కుమార్ చీరాల మున్సిపల్ పరిధిలోని 31వ వార్డు రోశయ్య కాలనీ, పునరావాస కేంద్రం మరియు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజల స్థితిగతులు, పునరావాస కేంద్రాల ఏర్పాట్లు, తుఫాన్ సన్నద్ధత చర్యలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య, ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, ఎంపీడీవో మరియు ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## తుఫాను బాధితులకు సహాయం అందించిన గ్రామ వాసులు



కనిగిరి పల్నాటి సాక్షి పీసీ పల్లి మండలం చింతగుంపల్లి గ్రామంలో మాంధా తుఫానుకు ఇబ్బందులు పడుతున్న కాలనీ వాసులకు నిత్యావసర సరుకులు ఉండేలా మల్లికార్జున్రెడ్డి మడతల కృష్ణారెడ్డి తిరువాయిపేట ప్రసాద్ కోమటిగుంట్ల వీరయ్య అందించారు.కాలనీ వాసులు ఉండేలా మల్లికార్జునరెడ్డి బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో




కర్లపాలెం పల్నాటి సాక్షి ప్రతినిధి అక్టోబర్ 27 శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ బాపట్ల ఆధ్వర్యంలో, ప్రతి సోమవారంలో భాగంగా కర్లపాలెం మండలం చింతయపాలెం గ్రామంలో నివసిస్తున్న ఒక నిరుపేద వద్ద మహిళకు 10 కేజీల బియ్యం ఫౌండేషన్ అధ్యక్షులు శివాజీ రాజు అందజేసినారు. ఈ సందర్భంగా శివాజీ రాజు మాట్లాడుతూ ,మా వంతు సహాయంగా బియ్యము, నిత్యవసర సరుకులు, దుప్పట్లు ,అనారోగ్యంగా ఉన్నవారికి ఆర్థిక చేయూత అందించటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోహన్ గౌడ్ గారు, నక్క రమేష్, కోసూరి వెంకటేశ్వర్లు, తిరువీధుల రవికుమార్, పమిడి శ్రీనుబాబు , బోయపాటి శ్రీను పాల్గొన్నారు

## రిక్షా కార్మికునికి నిత్యావసర వస్తువులు అందజేసిన ఈదా రత్నశ్రీ



పల్నాటి సాక్షి (నాయుడుపేట)ప్రతినిధి మౌనిక మదర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈదా రత్నశ్రీ ఓ రిక్షా కార్మికునికి బియ్యం,నిత్యావసర వస్తువులు అందించారు.భారీ వర్షాల నేపథ్యంలో పట్టణంలోని లోతు వానిగుంట ప్రాంతానికి చెందిన రిక్షా కార్మికుడు షేక్ మస్తాన్ అనారోగ్య కారణంగా ఇబ్బందులు పడడం గమనించిన మౌనిక మదర్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకురాలు ఈదా రత్నశ్రీ సోమవారం తమ కార్యాలయం వద్ద 20 కిలోల బియ్యం బస్తాలతో పాటు నిత్యవసర వస్తువులు,కొంత నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో సుధాకర్ నాయుడు, సాయి నాయుడు,రేష్మ,అరుణ తదితరులు పాల్గొన్నారు.

## త్రాగు నీరు లేక అల్లాడిపోతున్న ఆబాక ప్రజలు
## అధికారులకు మొరపెట్టుకున్న ఏ అధికారి స్పందించడం లేదు



పల్నాటి సాక్షి సూళ్లూరుపేట డివిజన్ ఇంచార్జ్ తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం ఆబాక గ్రామంలో వారం నుండి నీళ్లు లేక గ్రామస్తులు అల్లాడిపోతున్నారని వాపోతున్నారు ఈ విషయాన్ని పలుమార్లు సెక్రటరీ. వీఆర్వో. సచివాలయ సిబ్బందికి. తెలియజేసిన పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు ఇకనైనా దీనికి సంబంధించిన అధికారులును చొరవ తీసుకొని గ్రామస్తులకు నీరు అందించాలని వారు కోరుకుంటున్నారు.

## మొంథా తుఫాన్ ప్రభావం తీవ్రం.... ప్రజలు బయటకు రావొద్దు
## – దొరవారిసత్రం ఎస్సై అజయ్ కుమార్ హెచ్చరిక





పల్నాటి సాక్షి దొరవారి సత్రం ప్రతినిధి తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండల పరిధిలో తుఫాన్ 'మొంథా' ప్రభావం కారణంగా భారీ గాలులు, వర్షాలు కొనసాగుతాయి అనే నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై అజయ్ కుమార్ సూచించారు. మండలంలో ఎక్కడికక్కడ చెట్లు, విద్యుత్ తీగలు దెబ్బతింటాయి అనే సమాచారం అందుతున్న నేపథ్యంలో పోలీసులు పర్యవేక్షణను మరింత బలపరిచారు. ఈ సందర్భంగా ఎస్సై అజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజల ప్రాణ భద్రత మాకెప్పుడూ మొదటి ప్రాధాన్యం. అవసరం లేకుండా ఎవరూ బయటకు రావొద్దు. అత్యవసరమైన పని ఉన్నా జాగ్రత్తగా ప్రయాణించాలి అని అన్నారు తుఫాన్ సమయంలో విద్యుత్ తీగలు, చెట్లు కూలిపోయే ప్రమాదం ఉన్నందున వాటి సమీపానికి వెళ్లరాదు అని హెచ్చరించారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు పోలీసు సిబ్బంది సూచనలు అందజేస్తూ అవసరమైతే వెంటనే హెల్ప్‌లైన్ నంబర్లకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. వర్షపు నీటిలో వాహనాలు నడపకూడదని, ప్రత్యేకించి మద్యం తాగి వాహనం నడిపేవారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. తుఫాన్ ప్రభావం కొనసాగుతున్నంత కాలం మండలంలో ఎలాంటి అత్యవసర పరిస్థితి తలెత్తినా వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజలు జాగ్రత్తగా ఉంటేనే ప్రమాదాలను నివారించగలం అని ఎస్సై అజయ్ కుమార్ అన్నారు. ముఖ్యంగా నీటి గుంటల దగ్గరికి కాలువల దగ్గరికి ప్రవాహాల దగ్గరికి ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో వెళ్లకూడదని హెచ్చరికలు చేశారు

## కార్తీక మాసం సందర్భంగా నీల కంటేశ్వరుడికి విశేష పూజలు...



పల్నాటి సాక్షి సూళ్లూరుపేట డివిజన్ ఇంచార్జ్ కార్తీక మాసం ప్రారంభంతో శ్రీ గంగా పార్వతీ సమేత నాగేశ్వరి స్వామి ఆలయం భక్తులతో నిండిపోయింది. స్వామి వద్ద భక్తులు దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకుంటూ దర్శనం చేసుకున్నారు. సూళ్లూరుపేట మరియు పరిసర ప్రాంతాలనుండి భక్తులు కార్తీక మాసం ఆరంభం సందర్భంగా ఆలయానికి రావటం వలన భక్తుల రద్దీ పెరిగింది. దేవాలయం పరిసరాలు దీపాల కాంతులతో కళకళలాడుతున్నాయి. తెల్లవారుజాము నుంచే వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి తరలివచ్చారు. భక్తులు ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగిస్తూ, మొక్కులు చెల్లించుకుంటూ స్వామివారి దర్శనం చేశారు. ఈ సందర్భంలో అనేక మంది భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ ఆదినారాయణ రెడ్డి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దగ్గరవుండి సేవలు అందించి, భక్తులకు ప్రసాదలు అందించారు. ఆలయ ప్రాంగణం "ఓం నమశ్శివాయ" నినాదాలతో మారుమోగింది.

## తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో యాత్రికులకు తిరుపతి
## లోఎఫ్ ఆర్ టీ ఐ శాఖ అన్నదాన కార్యక్రమం.



పల్నాటి సాక్షి / తిరుపతి రిపోర్టర్‌జి ఫోరమ్ ఫర్ ఆర్టీఐ జాతీయ అధ్యక్షులు పి చంద్రమోహన్ మరియు జాతీయ కమిటీ సూచనల మేరకు ఆంధ్రాలో గౌర్ణమెంట్ నుంచి తుఫాన్ హెచ్చరికల కారణంగా, తిరుపతిలో వర్షాభావ పరిస్థితుల్లో ఫోరమ్ ఫర్ ఆర్టీఐ శాఖ ఆధ్వర్యంలో రుయా ప్రభుత్వ హాస్పిటల్స్ దగ్గర వివిధ ప్రాంతాల నుంచి హాస్పటిల్ కు వచ్చిన పేషంట్స్ యొక్క సహాయకులకు, తిరుపతి నుంచి తిరుమలకు వెళ్ళు పాదాచారులకు, యాత్రికులకు,పలువురు ఆకలితో ఉన్నవారికి అన్నదానము చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫోరమ్ ఫర్ ఆర్టీఐ జాతీయ సంయుక్త కార్యదర్శి కె.అజయ్ ప్రసన్నకుమార్,ఫోరం ఫర్ ఆర్.టి.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు కరాటే డి సి ఎస్ రాయల్, తిరుపతి జిల్లా జనరల్ సెక్రటరీ బి వెంకటేష్ , జిల్లా ఎంప్లాయ్ అధ్యక్షులు జి.గుణశేఖర్ మరియు తదితర యాక్టివ్ మెంబర్స్ పాల్గొనడం జరిగినది.

## కలెక్టర్ నోట పొన్నాల కాలువ మాట.




కర్లపాలెం పల్నాడు సాక్షి ప్రతినిధి అక్టోబర్ 27 జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఈరోజు కర్లపాలెం మండలం నర్రావారిపాలెం పరిధి లో ఉన్న పొన్నాల కాలువ విషయం పై మాట్లాడారు. అత్యధిక వర్షపాతం నమోదు కానున్నందున పొన్నాల కాలువ పొంగిపొర్లే అవకాశం ఉందని కనుక దీనిపై ప్రయాణాలు పూర్తిగా నిషేధం అన్నారు. అంతే కాకుండా పొన్నాల కాలువ ఆక్రమణలు కూడా తొలగించేలాగా ప్రణాళికలు తయారు చేయాలన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ జాకీర్ పాష పొన్నాల కాలువను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో శ్రీనివాసరావు, ఈవోపీఆర్డి, శ్రీనివాస రావు వీఆర్వో సుధాకర్ పంచాయతీ కార్యదర్శి దివ్య తదితరులు ఉన్నారు.కర్లపాలెం ఎస్. ఐ రవీంద్ర పొన్నాల కాలువ వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు

## పునరావాస కేంద్రాలను పరిశీలించిన జిల్లా స్పెషల్ అధికారి.





రేపల్లె,పల్నాటి సాక్షి ( అక్టోబర్ 27 ): తుఫాను నేపథ్యంలో జిల్లా ప్రత్యేక అధికారి వేణుగోపాల్ రెడ్డి రేపల్లె పట్టణంలోని పునరావాస కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన పునరావాస కేంద్రాలలో తీసుకోవలసిన జాగ్రత్తలపై చర్యలపై సౌకర్యాలపై అధికారులకు సూచనలు చేశారు.అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండి, తుఫాను ప్రభావం తగ్గించేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అదే సారి మేరకు పొలాల వాస కేంద్రాలలో ఉన్నటువంటి ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా సౌకర్యాలు కల్పన చేయాలని సూచించారు. రేపల పట్టణంలో ఏర్పాటు చేసిన ఏడు పునరావాస కేంద్రాలను, అదేవిధంగా మండల పరిధిలోని గ్రామాలలో ఏర్పాటుచేసిన కేంద్రాలను కూడా ఆయన పరిశీలించారు. అక్కడ పరిస్థితులను సమీక్షించారు. ఇంకా అయినవంట రెవెన్యూ డివిజనల్ అధికారి రామలక్ష్మి, ఎమ్మార్వో శ్రీనివాసరావు , మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మారణ ఆయుధాలు చూపించి. దోపిడీకి పాల్పడిన ముగ్గురు వ్యక్తులు
## అదుపులోకి తీసుకున్న. – గోకవరం ఎస్ ఐ పవన్ కుమార్.




గోకవరం/పల్నాటి సాక్షి ప్రతినిధి. మారణ ఆయుధాలు చూపించి దారిదోపిడి కి పాల్పడి , ప్రజాశాంతికి భంగం కలిగిస్తున్న గోకవరం గ్రామం మరియు మండలానికి చెందినా ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని రిమాండ్ నిమిత్తం కోర్టు లో హాజరు పరచడం జరిగిందని గోకవరం ఎస్ ఐ పవన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ1) నల్లంశెట్టి రాజేశ్ తండ్రి వీరబద్రరావు, వయస్సు 23 సం. లు,కులం కాపు,గోకవరం గ్రామం, మరియు మండలం, 2) లింగంపల్లి శివ మోహన్ఏ శివ తండ్రి కృష్ణయ్య వయస్సు 30 సం. లు, కులం కాపు, గోకవరం గ్రామం, మరియు మండలం, 3)తుమ్మల అరవింద స్వామిఏఅరవింథ్, తండ్రి జగదీష్ వయస్సు 30 సం. లు, కులం తూర్పుకాపు, గోకవరం గ్రామం, ఇరువురిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించడం జరిగిందని పవన్ కుమార్ తెలిపారు. గోకవరం మండలంలో ఎవరైనా ఎంతటి వారైనా ప్రజలను ఇబ్బంది పెట్టిన , ప్రజాశాంతికి భంగం కలిగించిన చట్టపరంగా చర్యలు తీసుకొని రౌడీ షీట్ లు ఓపెన్ చేయడం జరుగుతుందని ఎస్ ఐ పవన్ కుమార్ హెచ్చరించారు.

# సినిమా




## కథను మలుపు తిప్పడమే కాదు.. అదే ప్రాణం కూడా..

ప్రభాస్ హీరోగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'స్పిరిట్' ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా 'వన్ బ్యాడ్ హ్యాబిట్' అంటూ విడుదల చేసిన గ్లింప్స్ సినిమాపై ఆసక్తిని పెంచడమే కాకుండా అంచనాలు పెంచేసింది. ఈ చిత్రంలో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్‌గా నటించనున్నారు. త్వరలోనే ఈ సినిమా సెట్స్ మీదకెళ్లనుంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా గురించి ఓ వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఇందులో పోలీస్ కథతోపాటు మాఫియా బ్యాక్‌డ్రాప్ కూడా ఉందని తెలిసింది. సెకెండాఫ్‌లో ఇందుకు సంబంధించిన సీన్స్ ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేస్తాయని, ఆ పర్టిక్యూలర్ ఎపిసోడ్ సినిమాను మలుపు తిప్పుతుందని అదే కథకు ప్రాణమని చిత్ర బృందం నుంచి సమాచారం. ఇందులో ఎంతవరకూ నిజముందని తెలియాలంటే




కొద్దిరోజులు ఆగాల్సిందే! ఇందులో త్రిప్తి డిమ్రి, వివేక్ ఒబెరాయ్, ప్రకాశ్‌రాజ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## టైం పది అయ్యింది... గ్లాసులు కడుక్కునే టైం అయ్యింది




ఒక్క హిట్.. జీవితాన్ని మార్చేస్తుంది. నటుడు శివాజీ విషయంలో కూడా అదే జరిగింది. ఒకప్పుడు హీరోగా మంచి సినిమాలను ప్రేక్షకులను అందించిన శివాజీ కొంత కాలం సినిమాలకు దూరంగా ఉన్నారు. బిగ్ బాస్ షోతో మరోసారి జనాల్లోకి వెళ్లి గుర్తింపు పొందారు. ఆ సమయంలోనే ౼90%౦% అనే వెబ్ సిరీస్ రిలీజ్ అవ్వడం.. అది భారీ విజయం సాధించడం శివాజీకి లక్ ఫ్యాక్టర్ అనుకోవాలి. తదుపరి కోర్ట్ సినిమాలో మంగపతిగా మరోసారి మెప్పించారు. ప్రస్తుతం ఓటీటీ సిరీస్ లతో బిజీ గా ఉన్నారు. దీపావళీ సందర్భంగా కొత్త సినిమాను అనౌన్స్ చేశారు. శివాజీ, లయ జంటగా ౼90%౦% సిరీస్ తో ఫేమస్ అయిన చైల్డ్ ఆర్టిస్ట్ రోహన్, ప్రిన్స్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న చిత్రం 'సాంప్రదాయినీ.. సుప్పినీ.. సుద్దపూసనీ' సుధీర్ శ్రీరామ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను శివాజీ నిర్మిస్తున్నారు. ఈ సినిమా టైటిల్ అనౌన్స్ మెంట్ వేడుక సాంప్రదాయంగా పబ్ లో నిర్వహించారు. కామెడీ ఎంటర్ టైనర్ గా తెరకెక్కుతున్న సినిమా ఇది శివాజీ చెప్పారు. ప్రస్తుతం ఈ సినిమా మోషన్ పోస్టర్ ను విడుదల చేశారు. దీనితో పటు పబ్ లో పృథ్వీ, అలీ, శివాజీ మధ్య జరిగిన సరదా సంభాషణల్ని విడుదల చేయగా అందులో 'టైం పది అయ్యింది... గ్లాసులు కడుక్కునే టైం అయ్యింది' అని పృథ్వీ చెప్పిన డైలాగ్ ఆకట్టుకుంటుంది.

## నటించలేనన్న సందీప్ రెడ్డి వంగా...

నేషనల్ క్రష్ రశ్మికా మందణ్ణ నటించిన హిందీ మూవీ 'థామా' వంద కోట్ల క్లబ్ లో చేరింది. మ్యాడ్ డాక్ ఫిలిమ్స్ బ్యానర్ నుండి ఇటీవల కాలంలో వచ్చిన సూపర్ హిట్ చిత్రాల సరసన ఇది చేరకపోయినా... రశ్మిక అభిమానులు మాత్రం ఆమె పోషించిన బేతాళురాలి పాత్ర కొత్తగా ఉందని ఆనందిస్తున్నారు. ఇదిలా ఉంటే... రశ్మిక నటించిన మరో చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్' నవంబర్ 7న పాన్ ఇండియా స్థాయిలో జనం ముందుకు రాబోతోంది. దీన్ని అల్లు అరవింద్ సమర్పణలో నిర్మించారు. నటుడు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో ఓ కీలక పాత్రను చేయమని ప్రముఖ దర్శకుడు సందీప్ రెడ్డి వంగను అడిగారట. ఈ విషయం గురించి దర్శకుడు రాహుల్ ఇటీవల మాట్లాడుతూ, 'ఈ సినిమాలో అతిథి పాత్రను మించిన ఓ కీలకమైన పాత్ర ఒకటి ఉంది. అది సందీప్ రెడ్డి వంగ చేస్తే కొత్తగా ఉంటుందనిపించింది. ఆయనలో మంచి నటుడు కూడా ఉన్నాడని నా నమ్మకం. అదే ధైర్యంతో ఆయన్ని అప్రోచ్ అయ్యాను. అయితే సందీప్ ఈ ఆఫర్ ను సున్నితంగా తిరస్కరించాడట. అతిథి పాత్రలో సరదాగా ఒకటి రెండు సీన్స్ అంటే ఓకే కానీ... నాలుగైదు సీన్స్ చేయడం కష్టమే' అని చెప్పేశాడట. దాంతో రాహుల్ రవీంద్రన్ ఆ పాత్ర చేయమని ప్రముఖ నటుడు 'వెన్నెల' కిశోర్ ను కోరాడట. ఎందుకంటే... 'వెన్నెల' కిశోర్, రాహుల్ రవీంద్రన్ మధ్య మంచి స్నేహం ఉంది. మాములూ గా అయితే రాహుల్ రవీంద్రన్ మాటను 'వెన్నెల' కిశోర్ ఎప్పుడూ




కాదని చెప్పడు. కానీ ఆ పాత్రకు ఉన్న ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని, కమెడియన్ ఇమేజ్ ఉన్న తాను అలాంటి సీరియస్ పాత్ర చేస్తే జనం యాక్సెప్ట్ చేయరని కిశోర్ స్పష్టం చేశాడట. దాంతో ఇక గత్యంతరం లేక తానే ఆ పాత్రను చేశానని రాహుల్ తెలిపాడు. ఇటీవల వచ్చిన 'ది గర్ల్ ఫ్రెండ్' ట్రైలర్ లో రాహుల్ రవీంద్రన్ కనిపించాడు కూడా! నిజానికి తాను మల్టిపుల్ టాస్క్స్ చేయలేనని, అందుకే దర్శకత్వం, నటన ఒకేసారి చేయడం ఇష్టముండేది కాదని రాహుల్ రవీంద్రన్ తెలిపాడు.

## మరో బయోపిక్ లో మాధవన్...

ప్రముఖ నటుడు ఆర్. మాధవన్ మరో బయోపిక్ కు పచ్చజెండా ఊపాడు. స్వీయ దర్శకత్వంలో ఆర్. మాధవన్ చేసిన 'రాకెట్రీ' సినిమా చక్కని గుర్తింపును తెచ్చిపెట్టింది. అవార్డులూ అందించింది. ఇస్రో శాస్త్రవేత నంబి నారాయణన్ పాత్రకు ప్రాణం పోసిన మాధవన్ ఇప్పుడు 'ఎడిసన్ ఆఫ్ ఇండియా' గా చెప్పుకుని గోపాలస్వామి దొరైస్వామి నాయుడు ఉరఫ్ జీడీ నాయుడు పాత్రను చేయబోతున్నాడు. అయితే ఈ ప్రాజెక్ట్ కు అతను దర్శకుడు కాదు. టైటిల్ రోల్ పోషించడంతో పాటు నిర్మాణ భాగస్వామిగా వ్యవహరిస్తున్నాడు. ఆదివారం 'జి.డి.ఎన్.' మూవీ టైటిల్ మోషన్ పోస్టర్ ను విడుదల చేశారు. ఓ వర్క్ షాప్ లో జీడీ నాయుడు వెల్డింగ్ చేస్తూ ముఖానికి ఉన్న సేఫ్టీ ఫీట్ ను పక్కకు తొలగించగానే ఆయన ముఖం కనిపిస్తుంది. అయితే పూర్తి బట్టతలతో ఉన్న జీడీ నాయుడు గా మాధవన్ ను చూసి చాలామంది ఆశ్చర్యానికి లోనవుతున్నారు. జీడీ నాయుడుగా మేకోవర్ కావడం కోసం మాధవన్ ఎంత కృషి చేశాడో ఈ స్మాల్ గ్లిమ్స్ చూస్తే అర్థమైంది. 'గణేశ్' సినిమాలో ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు గెటప్ ను తలపించేలా మాధవన్ ఉండటం విశేషం.

## లక్ష్మణ్ టేకుముడి బ్రో.. ఇంత షాకిచ్చావేంటి! 'ప్రేమ లేదని' టీజర్




జి.డి.ఆర్ మోషన్ పిక్చర్స్ బ్యానర్ మీద జి.డి. నరసింహ దర్శకత్వంలో లక్ష్మణ్ టేకుముడి రాధికా జోషి ప్రధాన పాత్రల్లో శ్రీని ఇన్‌ఫ్రా నిర్మించిన చిత్రం 'ప్రేమ లేదని'. ఈ మూవీకి సంబంధించిన టీజర్‌ను ఆదివారం రిలీజ్ చేశారు. ఓ హార్ట్ ఫుల్ ఎమోషనల్ లవ్ స్టోరీతో ఈ సినిమాను తెరకెక్కించారని టీజర్ చూస్తేనే తెలుస్తోంది. లక్ష్మణ్ టేకుముడి, సురేష్ గురు కాంబోలో వచ్చిన కామెడీ సీన్లు, హీరో హీరోయిన్ల లవ్ ట్రాక్, రొమాంటిక్ సీన్లు ఇలా అన్నీ కూడా టీజర్‌ను యూత్‌కు నచ్చేలా కట్ చేశారు. ఈ టీజర్ చూస్తుంటే ట్రెండ్‌కు తగ్గ లవ్ స్టోరీతోనే కథను అల్లినట్టుగా కనిపిస్తోంది. జాన్ విక్టర్ పాల్ విజువల్స్, సుహాస్ మ్యూజిక్ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచాయి. ప్రస్తుతం ఈ మూవీకి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. త్వరలోనే సినిమాకు సంబంధించిన విడుదల తేదీని మేకర్స్ ప్రకటించనున్నారు.

## ప్రేమించడం, ప్రేమించబడటం.. రెండూ కర్మలే! కృష్ణలీల ట్రైలర్




స్వీయ దర్శకత్వంలో దేవన్ హీరోగా రూపొందుతున్న సూపర్ నేచురల్ లవ్ స్టోరీ 'కృష్ణ లీల' ధన్యబాలకృష్ణన్ కథానాయిక. బేబీ వైష్ణవి సమర్పణలో జ్యోత్స్న నిర్మిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలో థియేటర్లలో విడుదలకు ముస్తాబవుతుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ తాజాగా సోమవారం ఈ సినిమా ట్రైలర్ విడుదల చేశారు. 'ప్రేమించడం, ప్రేమించబడటం.. రెండూ కర్మలే. ఈ ప్రేమని అనైతికంగా అనుభవించాలనుకున్నా, అది మరింత కాంప్లికేటెడ్ అయి, ఎన్ని జన్మలైనా నీకు సరైన పాఠం నేర్పే వరకు వదలదు' అనే పవర్‌ఫుల్ కాన్సెప్ట్‌తో చిత్రం తెరకెక్కింది. సీనియర్ నటులు వినోద్ కుమార్, బబ్లూ పృథ్వీ, తులసిలతో పాటు సెవన్ ఆర్ట్స్ సరయు, రవి కాలే, ఆనంద్ భరత్ ప్రధాన పాత్రల్లో నటించారు.

Edited, Printed, Published & Owned by : NAMBURI CHINNA SAIDAIAH, VRO Colony, RAJUPALEM (P & M), SATTENAPALLI, PALANADU (Dist.), AP (State) and Printed at M/s VASANTH PRINTERS, 2-348/40, Main Road, MULAPALEM, GUNTUR- 515591, AP and Published at RAJUPALEM (P & M), SATTENAPALLI, PALANADU (Dist.) (A.P), Editor : NAMBURI CHINNA SAIDAIAH, RNI/APTEL/2023/85189, E-mail : namburi.saidarao@gmail.com, Cell: 8919255756, 9866374146